

# ఏనుమాముల మార్కెట్‌లో...
## అన్నదాతల ఆందోళన

- ధరను తగ్గించడంతో ఆగ్రహం
- పోలీసుల జోక్యంతో కోల్డ్‌స్టోరేజీకి చేరిన మిర్చి

వరంగల్, ప్రభాతవార్త : వరంగల్ ఏనుమాముల మార్కెట్‌లో రేటు తగ్గించడంతో మిర్చి రైతులు ఆందోళన దిగారు. మిర్చికి సరైన ధర లేకపోవడంతో

16లో...



రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 34

సహర్
ఉ॥ 05 : 03




వరంగల్ **వార్త**

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 23, మార్చి 2024 | 16 పేజీలు


2 పేజీలో



# ఎర్రబెల్లికి ఫోన్ ట్యాపింగ్ ఉచ్చు

- పర్వతగిరిలో ప్రణీత్ కుదుపు
- స్థానికంగా ఇద్దరు పోలీస్ అధికారులపాత్ర
- వరంగల్ కమిషరేట్‌ను కుదిపేస్తున్న కేసు
- ప్రణీత్ ఎవరో తెలియదన్న దయాకర్‌రావు
- ఫోన్ ట్యాపింగ్ కేసుతో రాజకీయ ప్రకంపనలు

వరంగల్, ప్రభాతవార్త : ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రోజుకో మలుపు తిరుగు తోంది. తవ్వే కొద్దీ ఈ కేసులో కొత్త కోణాలు వెలుగు చూస్తున్నాయి. జూబ్లీహిల్స్ కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం అంతా నడిచిందని, దీంతో పాటు ఓ తెలుగు చానల్‌లోని కీలక వ్యక్తుల కను సన్నల్లోనే ఇదంతా నడిచిందని తెలుస్తోంది. మరోవైపు ఈ వ్యవహారంపై విచారణ కోసం జూబ్లీహిల్స్ పోలీసులతో కలిపి ప్రత్యేక టీమ్ ఏర్పాటు అయింది. ఇప్పటికే దుగ్యాల ప్రణీత్‌రావును కస్టడీ తీసుకున్న బృందం అయనను వారం రోజుల పాటు విచారించి కీలక సమాచారం రాబడుతున్న సంగతి తెలిసిందే.కొత్త విషయాలు బయటకు వచ్చే ఛాన్స్ ఉంది.

**ఎర్రబెల్లికి బిగుస్తున్న ఉచ్చు..**

తాజా సమాచారం మేరకు.. ఫోన్ ట్యాపిగ్ వ్యవహారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మెడకు చుట్టుకుంటోంది. వరంగల్ జిల్లా పర్వతగిరిలో ఉంటున్న తన మేనమామ సంపత్‌రావు ఇంటిలోనే ప్రణీత్‌రావు ఫోన్ ట్యాపింగ్ వార్ రూం ఏర్పాటు చేసుకున్నట్లు అధికారులు గుర్తించారు. కాగా, ప్రణీత్‌రావు మరో మేనమామ జూలపల్లి రామారావు విజిలెన్స్ అడిషనల్ ఎస్పీగా పనిచేస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే తపనతోనే దయాకర్‌రావు కొన్ని ఫోన్లను ట్యాపింగ్ చేయించినట్లు సమాచారం. ఒకే సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో దయాకర్‌రావుకు బంధుత్వం ఉందన్న ప్రచారం జరుగుతోంది.



16 పేజీలో

# ఏసీబీకి చిక్కిన అవినీతి.... తిమింగలం

-రూ.19,200 లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ సబ్‌రిజిస్టర్ మహ్మద్ తస్లిమా

-అదుపులోకి తీసుకున్న ఏసీబీ డీఎస్పీ సాంబయ్య

మహబూబాబాద్,మార్చి22,ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సబ్‌రిజిస్టర్‌గా బాధ్యతలు చేపట్టిన మహ్మద్ తస్లీమా మూడు నెలలు గడువకముందే ఏసీబీ వలకి చిక్కింది. ఇటీవల ములుగు జిల్లాలో సబ్‌రిజిస్టర్‌గా విధులు నిర్వహించి బదిలీపై డిసెంబర్ నెలలో మహబూబాబాద్ సబ్‌రిజిస్టర్‌గా విధుల్లో చేరారు. ఏసీబీ డీఎస్పీ సాంబయ్య తెలిపిన వివరాలు ప్రకారం.. ఈ నెల మొదటి వారంలో దంతాలపల్లి మండలం దాట్ల గ్రామానికి చెందిన గుండగాని హరీష్ 128గజాల ప్లాట్ కొనుగోలు చేయగా రిజిస్ట్రేషన్ కోసం వస్తే గజానికి ప్రభుత్వ పీజు రూ.100 ఉండగా సబ్‌రిజిస్టర్ రూ.150 డిమాండ్ చేశారు. దీంతో అతను చేసేదేమి లేక వరంగల్‌లోని ఏసీబీని ఆశ్రయించాడు. వారి సూచన మేరకు తిరిగి స్లాట్‌బుకింగ్ చేసుకొని రిజిస్ట్రేషన్ నిమిత్తం శుక్రవారం కార్యాలయానికి వచ్చారు. వారు

# ఎన్నికల నియమావళి సక్రమంగా నిర్వర్తించాలి

16 పేజీలో

-జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ పి.ప్రావీణ్య

నర్సంపేట, మార్చి 22, ప్రభాతవార్త

ఎన్నికల సంఘం నియమావళి కనుగుణంగా అంకితభావంతో విధులు నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు.శుక్రవారం వరంగల్–నర్సంపేట ప్రధాన రహదారి వద్ద గల చెక్‌పోస్ట్‌ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి నిర్వహిస్తున్న రికార్డ్‌లను పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు



# పరకాలలో గులాబీ... ప్రకంపనలు



-కారు దిగుతున్న గులాబీ లీడర్లు

-ఎమ్మెల్యే రేవూరి సమక్షంలో వలసల జోరు

-నియోజకవర్గంలో ఊళ్లకు ఊళ్లే క్యూ కడుతున్న బీఆర్ఎస్ నేతలు

-దూకుడు పెంచిన ఎమ్మెల్యే రేవూరి

2 లో..

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

పార్లమెంట్ ఎన్నికల వేళ పరకాల నియోజవకర్గంలో గులాభి పార్టీలో ప్రకంపణలు మొదలయ్యాయి. రాజకీయ చతురత కలిగిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి పరకాల నుండి గెలుపొందిన నాటి నుండి పరకాల నియోజకవర్గంపై మరింత పట్టుకోసం దూకుడు పెంచారు. పరకాల నియోజకవర్గంలోని పరకాల, దామెర, నడికూడ, ఆత్మకూరు, గీసుగొండ, సంగెం మండలాల్లోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన జడ్పిటిసిలు, ఎంపిపిలు, పరకాల మున్సిపల్ చైర్మన్‌తో పాటు బిఆర్ఎస్ బడానేతలందరు రేవూరి సమక్షంతో గత వారం రోజుల నుండి గులాభి పార్టీని వీడి హస్తం తీర్థం పుచ్చుకుంటుండటంతో పరకాల గులాభిలో గుబులు మొదలైంది. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అనుచరులు ఒక్కరొక్కరుగా కారు దిగుతుండటంతో కారు పార్టీ కాలై కాంగ్రెస్‌లోకి వలసలు జోరందుకున్నాయి. వివాద

# ఫోక్సో కేసులో సీఐ అరెస్ట్

రిమాండ్‌కు తరలింపు

9 పేజీలో



వరంగల్, ప్రభాతవార్త : లైంగికదాడికి పాల్పడిన ఓ సీఐని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివరాలు.. హనుమకొండ కాకతీయ యూనివర్సిటీ(కేయూ) పోలీస్‌స్టేషన్‌లో 2022లో ఎస్సైగా సంపత్ విధులు నిర్వర్తించారు. ఈ సమయంలో పీఎస్ పరిధిలో ఓ మహిళతో ఆయనకు వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈ విషయమై అప్పట్లో సదురు మహిళ భర్త వరంగల్ సీపీకి ఫిర్యాదు చేశారు.

# ఎర్రబెల్లికి ఫోన్ ట్యాపింగ్ ఉచ్చు

*మొదటి పేజి తరువాయి :*

**పర్వతగిరి అల్లుడు..**

డీఎస్పీ ప్రణీత్‌రావు సొంతూరు వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని మేడపల్లి. అమ్మమ్మ, అత్తగారు ఊరు పర్వతగిరి. సొంతూరు మేడపల్లి అయినా అల్లుడు కావడం వల్ల డీఎస్పీ ప్రణీత్‌కు పర్వతగిరితోనే ఎక్కువగా సంబంధం ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. పర్వతగిరిలోని ప్రణీత్ బంధువుల్లో ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నట్లు తెలిసింది. ఈ క్రమంలో మాజీ మంత్రి దయాకర్‌రావుతోనూ ప్రణీత్ మంచి సంబంధాలు ఉన్నట్లు ప్రచారం జరిగింది. కానీ, ప్రణీత్‌రావు ఎవరో కుడా తనకు తెలియదని, కావాలని నన్ను ఇరికిచేందుకు కుట్ర జరుగుతుందని మంత్రి దయాకర్ రావు ఇటీవల మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. తాజాగా దయాకర్‌రావు ఈ ప్రచారంపై స్పందించడంతో ఫోన్ ట్యాపింగ్ అంశం ఆసక్తికర చర్చనీయాంశమైంది.

**సాంకేతికంగా మంచి నిపుణుడు..**

పోలీస్‌శాఖలో ఎస్సైగా ఉద్యోగంలో చేరిన ప్రణీత్ శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత శాఖ తరుఫున కొంతకాలం విదేశాలకు వెళ్లినట్లు సమాచారం. సాంకేతికంగా నిపుణుడైన ప్రణీత్ స్పెషల్ ఇంటిలిజెన్సీ బ్యూరో (ఎస్ఐబీ)లో పనిచేస్తూ పదోన్నతులు పొందారు. తాజాగా ఆయన ఫోన్ ట్యాపింగ్ కేసుతో పర్వతగిరి పేరు ఇప్పుడు రాష్ట్రస్థాయిలో తెరపైకి వచ్చింది. ఆయన ఫోన్ టాపింగ్‌కు పాల్పడినట్లు హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు కావడం. ఆయనను అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

**ఇద్దరు పోలీస్ అధికారుల పాత్ర..**

ప్రణీత్‌రావు ఆధ్వర్యంలో ఫోన్ ట్యాపింగ్ ఘటన పర్వతగిరి గ్రామంలో జరిగింది. ఈ వ్యవహారంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేసిన ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు భాగస్వాములయ్యారని వార్తలు వినవస్తున్నారు. ఈ ఇద్దరిని విచారణ బృందం అదుపులోకి తీసుకుని విచారించినట్లు ప్రచారం జరుగుతోంది. అలాగే ఈ కోణంలో అప్పటి ఇంటలీజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు పాత్రను తెలుసుకునే కోణంలోనే విచారణ జరుగుతున్నట్లు తెలుస్తోంది.

**కానుకగా యాగ్జిలరీ ప్రమోషన్**

గత ప్రభుత్వ మనుగడ కోసం కాకుండా కొద్ది మంది రాజకీయ నాయకుల ప్రయోజనం కోసమే ప్రణీత్ ఫోన్ ట్యాపింగ్ చేశారని ప్రచారం జరుగుతోంది. ఇందుకు అతడికి నజరానాగా యాగ్జిలరీ ప్రమేషన్‌లు ఇచ్చారని స్థానిక పోలీస్‌లు చర్చించుకుంటున్నారు. ప్రాణాలకు తెగించి నక్సలైట్లను, టెర్రరిస్టులను అణచివేసిన అధికారులకు మాత్రమే ఈ ప్రమోషన్ ఇస్తారని పోలీసులు చెబుతున్నారు. అలాంటివి ఏమీ లేకుండా అతడికి డీఎస్పీగా ప్రమోషన్ రావడం వెనుకా రాజకీయ నాయకుల సేవలో తరించడమే కారణమని చెబుతున్నారు. చట్ట విరుద్ధంగా ఇలాంటి చర్యలు చేపట్టడంతో ఫోన్ ట్యాపింగ్ కేసు మరింత తీవ్రత పెరుగుతోంది.

# పరకాల గులాబిలో ప్రకంపణలు

*మొదటి పేజి తరువాయి :*



వివాద రహితుడిగా, విద్యావేత్తగా గతంలో నర్సంపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచిన రేవూరి ప్రకాష్‌రెడ్డికి ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో మంచి నేతగా పేరుంది. ఆ నేపథ్యంలోనే గత వారం రోజులుగా హన్మకొండలోని రేవూరి నివాసంలో ఊళ్లకు ఊళ్లు కదిలొస్తూ బిఆర్ఎస్ నాయకులు, నేతలు కాంగ్రెస్ కండువాలు కప్పుకుంటున్నారు. ఇటీవలనే సంగెం మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ఎంపిపి కందకట్ల కళావతి-నరహరి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవాడానికి ఎమ్మెల్యే రేవూరితో చర్చలు జరిపారు. సంగెం మండలంలోని అన్ని గ్రామాల తాజా మాజీ సర్పంచ్‌లు, సంగెం సొసైటి చైర్మన్ వేల్పుల కుమారస్వామి, కాపులకనపర్తి సొసైటి చైర్మన్ దొమ్మటి సంపత్‌గౌడ్‌తో పాటు పలువురు నేతలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నారు. సంగెం, కొత్తగూడెం, కొత్తపల్లి, గావిచర్ల, ఆశాలపల్లి, నల్లబెల్లి, కుంటపల్లి, సంగెం, రామచంద్రాపురం, తిమ్మాపురం, తీగరాజుపల్లి గ్రామాల నుండి నేడో రేపో బిఆర్ఎస్ పార్టీ నేతలతో పాటు కార్యకర్తలందరు ఎమ్మెల్యే రేవూరి సమక్షంలో చేరనున్నారు. కాగా ఇది గమనించి కంగు తిన్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సంగెం మండలానికి చెందిన కొందరు నేతలను పిలిపించుకొని తొందరపడవద్దని బుజ్జగిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా సంగెం ఎంపిపి కందకట్ల కళావతిపై మండలానికి చెందిన 11మంది ఎంపిటిసిలు అవిశ్వాసం పెట్టడానికి సిద్ధమై శుక్రవారం వరంగల్ ఆర్డీవోకు వినతిపత్రం అందించారు. అయినప్పటికి సంగెం ఎంపిపి కందగట్ల కళావతి నరహరితో పాటు సంగెం మండలంలోని పలు గ్రామాల నుండి అధిక సంఖ్యలో చేరడానికి సిద్దమవుతున్నారు. అందులో కొందరు ఎంపిటిసిలు సైతం నేడో రేపో ఎమ్మెల్యే రేవూరిని కలిసే ప్రయత్నంలో యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఏదేమైనా గులాభికి కంచుకోటగా ఉన్న పరకాల బిటలు బారనుంది. రాభోయే పార్లమెంట్ ఎన్నికల్లో పరకాల నుండి కాంగ్రెస్ ఎంపి అభ్యర్థికి 20 వేల నుండి 30వేల మెజార్టీ ఇచ్చే విధంగా వ్యూహరచన చేస్తూ కాంగ్రెస్ నేతలందరిని సమయత్తం చేస్తున్నారు.

## ఫొటోగ్రఫిలో ఫక్రుద్దిన్‌కు మరో పసిడి

### -ఉత్తమ చిత్రంగా కొమురవెల్లి శివసత్తుల ఫొటో
### -ఓపెన్ కలర్ ఫొటో విభాగంలో పతాకం

*మరిపెడ,మార్చి22,ప్రభాతవార్త*




ఒక చిత్రం వంద వాఖ్యాలతో సమానం. ఒక చిత్రం ఆ సన్నివేశంలోని ఎన్నో భావాలను చూపరులకు వ్యక్తపరుస్తుంది. ఒక చిత్రం ప్రాంతం లేదా ప్రదేశాల భావ సారుప్యతను ప్రపంచానికి వ్యక్త పరుస్తుంది. అలాంటి చిత్రాన్ని ఒడిసి పట్టే నైపుణ్యం ఫొటోగ్రాఫర్ సొంతం.. అలాంటి ఎన్నో చిత్రాలను తన కెమెరాలో బందించి ప్రపంచానికి ఫొటోగ్రఫిలో కొత్త కోణాలను పరిచయం చేసిన వ్యక్తి మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలానికి చెందిన షేక్ ఫక్రుద్దిన్. సుమారు 20ఏళ్ల నుండి ఫొటోగ్రాఫర్‌గా ఎన్నో ప్రాంతాలు సందర్శించి విభిన్న జాతుల సంస్కృతులను సైతం తన కెమెరాలో బందించి బాహ్య ప్రపంచానికి పరిచయం చేశారు. రాష్ట్రస్థాయి నుండి మొదలుకొని ప్రపంచ స్థాయి ఫొటోగ్రఫి పోటీల్లో పాల్గొన్న ఆయన్ను ఎన్నో పురస్కారాలు వరించాయి. ప్రతి మనిషిలోనూ ఓ కళా పోషణ ఉన్నట్లు ఆయన తీసే ప్రతి చిత్రంలోనూ ఒ కొత్త దనం ఉట్టిపడుతుందని తోటి ఫొటోగ్రాఫర్లు, చూసిన అభిప్రాయం వ్యక్తపరుస్తారు. ఈ నేపథ్యంలోనే ఆయన తీసిన చిత్రాలకు మరో పసిడి పురస్కారం వరించింది. ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫొటోగ్రఫి, పిఎంపి క్లబ్ సంయుక్తంగా జాతీయస్థాయిలో నిర్వహించిన ఫొటోగ్రఫి పోటీలో జాతీయ స్థాయిలో సుమారు 200మంది ఫొటోగ్రాఫర్లు పలు రాష్ట్రాల నుండి పాల్గొన్నారు. ఈ పోటీలో మరిపెడకు చెందిన షేక్ ఫక్రుద్దిన్ తన కెమెరాలో బందించిన కొమురవెల్లి శివసత్తుల ఫొటోకు ఓపెన్ కలర్ విభాగంలో పసిడి పతకం లభించింది. జాతీయస్థాయిలో పసిడి పతకాన్ని గెలుపొందిన ఫక్రుద్దిన్‌ను తోటి ఫొటోగ్రాఫర్లు, సామాజిక నేతలు, మరిపెడ మండల వాసులు అభినందించారు.

## భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమిద్దాం

*మహబూబాబాద్,మార్చి22,ప్రభాతవార్త*

భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి మస్తాన్, జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్‌లు అన్నారు. శుక్రవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలసి ఈ నెల 15నుండి 30వరకు నిర్వహించే వర్ధంతి సభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి మతోన్మాద పాలనకు వ్యతిరేకంగా యువతరం, విద్యార్థిలోకం ఉద్యమించాలన్నారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భారతదేశ విముక్తి కోసం తమ విలువైన ప్రాణాలను భారతజాతికి అంకితం ఇచ్చారన్నారు. నేటి యువత వారి ఆశయాల సాధనకై ఉద్య మించాల న్నారు. ఈ కార్య క్రమంలో ప్రవళిక, హేమ ంత, మౌనిక, చరిత్ర పాల్గొన్నారు.



## వీరభద్రుడి హుండీ లెక్కింపు

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*



తెలంగాణలో ప్రసిద్ధి గాంచిన వీరభద్ర దేవస్థానం హుండీ లెక్కింపు ఆలయ ఈవో కిషన్ రావు తెలిపారు. శుక్రవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ ఇన్‌స్పెక్టర్ డి.అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సరస్వతి సేవా సమితి కొత్తకొండ సభ్యులు గోమాత సేవాసమితి హుస్నాబాద్ సభ్యులు లెక్కింపులో పాల్గొనగా ఆదాయం రూ.8,00,888 నాణెముల ద్వారా రూ.65,270, మొత్తం 9,54,105 ఆదాయంతో పాటు 9 విదేశీ కరెన్సీలు వచ్చిందని ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ పిడిశెట్టి కనకయ్య, కొత్తకొండ ఎంపీటీసీ యాటపులు రాజమణి శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ సిద్ధమల్ల కృష్ణ, వెంకటేష్, సమ్మయ్య, రాజు, రమేష్, బుర్ర రంజిత్, సరస్వతి సేవా సమితి సభ్యులు, గోమాత సేవా సంస్థ సభ్యులు, ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

## ఓటుహక్కు కలిగిన ప్రతీ ఒక్కరు ఓటును వినియోగించుకోవాలి

### -జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్

*జనగామ టౌన్, మార్చి22 ప్రభాతవార్త :*



18ఏళ్లు నిండి ఓటుహక్కు కలిగిన ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని స్టేషన్‌రోడ్డులోగల ప్రభుత్వ జూనియర్ గర్ల్స్ కాలేజీలో లోక్‌సభ ఎన్నికలనేపథ్యంలో ఓటుహక్కుపై అవగాహన కల్పించేందుకు బూత్‌లెవల్ స్వీప్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటింగ్ శాతాన్ని పెంచేందుకవ ఈ స్వీప్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఓటు అనేది హక్కు మాత్రమే కాదు బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఓటుచాలా విలువైందని, ఓటు వేయకపోతే మనం ప్రశ్నించే హక్కును కోల్పోతాం అని చెప్పారు. బీఎల్‌ఓలు తప్పనిసరిగా ఈ ఓటింగ్ ప్రక్రియలో పాల్గొని ఓటింగ్ శాతాన్ని పెంచాలని వారికి సూచించారు. ఓటు ప్రాముఖ్యతను వివరించి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. మరణించిన ఓట్లు, డబుల్ ఓట్లను గుర్తించి చర్యలు చేపట్టాలన్నారు. ప్రతీ ఒక్కరూ కనీసం 20మందికి ఓటు గురించి అవగాహన కల్పించాలని, అప్పుడే వందశాతం పోలింగ్‌కు అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్, ఆర్డీవో, సంబంధిత అధికారులు, బీఎల్‌ఓలు, ఓటర్లు తదితరులు ఓటరు ప్రతిజ్ఞ చేశారు. అంతుకుముందు సంబందిత అధికారులు, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది, బీఎల్‌ఓలు, ఆశాలు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 098జనగామ సహాయ రిటర్నింగ్ అధికారి,ఆర్డీవో కొమురయ్య, డీపీవో వినోద్‌కుమార్, డీఈవో కె.రాము, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీటీ జగన్, తహసీల్దార్ వెంకన్న, బీఎల్‌ఓలు, ఓటర్లు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## చెక్‌పోస్టును అకస్మిక తనిఖీ చేసిన సీపీ

*ఆత్మకూరు,మార్చి,ప్రభాతవార్త*



లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని కటాక్షాపూర్ గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టును శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా చెక్‌పోస్టు వద్ద నిర్వహిస్తున్న తనిఖీల తీరును రికార్డులను పరిశీలించారు. అనంతరం సీపీ మాట్లాడుతూ వాహనాల తనిఖీ సమయంల్లో వాహనదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని,ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా విధులు నిర్వర్తించాలని చెక్‌పోస్టు తనిఖీలు పగడ్బందిగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ క్రాంతికూమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికను వేదించిన యువకుడు అరెస్టు

**చెన్నారావుపేట, మార్చి 22, ప్రభాతవార్త**

మైనర్ బాలికను వేదించిన యువకుడిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ గూడ అరుణ్ తెలిపారు. మండలంలోని ఓ గ్రామంలో మైనర్ బాలికను ఓ యువకుడు ప్రేమ పేరుతో వేదింపులకు గురి చేశాడన్నారు. దీనిపై బాలిక తల్లిదండ్రులు పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించారన్నారు. బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సదరు యువకుడిపై ఫోక్స్ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అలాగే నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారన్నారు.

## జారి పడి మహిళా మృతి

**ఖానాపురం, మార్చి 22, ప్రభాతవార్త**

ప్రమాదవశాత్తు బావివద్ద జారిపడి మహిళా మృతిచెందిన సంఘటన మండలంలోని అశోక్‌నగర్ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, ఎస్ఐ రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం ఇదే గ్రామానికి చెందిన ముద్దంగుల ఎల్లమ్మ(65) తమ ఇంటి ఆవరణంలో బావి వద్ద పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు గత నెల 27వ తేదిన జారిపడిందని అన్నారు. వరంగల్‌లోని ఎంజిఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మృతిచెందినట్లు తెలిపారు. మృతురాలి కుమారుడు కుమారస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## లారీ డీకొని రెండు గేదెలు మృతి

### -కాపరికి తీవ్ర గాయాలు

**ఖానాపురం, మార్చి 22, ప్రభాతవార్త**



ప్రమాదవశాత్తు లారీ డీకొని రెండు గేదెలు మృతిచెందగా కాపరికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని బుదరావుపేట గ్రామంలో శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నర్సంపేట నుండి మహబూబాబాద్ వైపు వెళుతున్న లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతో రోడ్డు పక్కన వెళుతున్న పాడిగేదెలను వేగంగా డీకొట్టడంతో రెండు గేదెలు మృతిచెందగా నాలుగు గేదెలకు తీవ్ర గాయాలయ్యాయి. కాపరి నాగులుకు తీవ్ర గాయాలు కాగా అతన్ని నర్సంపేట ఆసుపత్రికి తరలించారు. బుదరావుపేట గ్రామానికి చెందిన గేదెల యజమాన్ని శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రఘుపతి తెలిపారు.

## రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షురాలుగా వెన్నెల

**ఇనుగుర్తి, మార్చి 22, ప్రభాతవార్త**



మండల రేషన్‌డీలర్ల సంఘం అధ్యక్షురాలుగా మండలంలోని చిన్నవుప్పారం గ్రామానికి చెందిన మాటూరి మయూరి(వెన్నెల)లతోపాటు ప్రధాన కార్యదర్శిగా బానోతు రాజు,ఉప అధ్యక్షులుగా గబ్బుట సురేష్,గౌరవ అధ్యక్షులుగా వసంత,వెంకన్నలను ఏ కగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్య క్రమంలో మధు సూద న్‌రెడ్డి, ఉప్పలమ్మ,పే ఇమ్మా,సావిత్ర,వెంకన్న లతోపాటు పలువురు డీలర్లు పాల్గొన్నారు.

## ఇనగాలకు అభినందన వెల్లువ

**ఆత్మకూరు,మార్చి,ప్రభాతవార్త**

వరంగల్ పట్టణ కాకతీయ అర్బన్ డెవలప్‌మెండ్ అథారిటీ(కుడా) చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా వెంకట్రామిరెడ్డిని కలిసి వెల్లువగా అభినందనలు తెలుపుతున్నారు. ఆత్మకూరు మండల కాంగ్రెస్ నాయకులు వాసు, రవి, వెంకట్రామిరెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## క్రిమిసంహారక మందు సేవించి విద్యార్థిని ఆత్మహత్య

**చిట్యాల, మార్చి 22, ప్రభాతవార్త**

ప్రిన్సిపల్ మందలించాడనే నేపంతో మానసిక వేదనకు గురై పాలిటెక్నిక్ విద్యార్థిని భీముని వైష్ణవై (19) క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఎలా ఉన్నాయి. మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన భీముని నరసింహులు కుమార్తె వైష్ణవి బెల్లంపల్లి లోని గౌట్ పాలిటెక్నిక్‌లో రెండవ సంవత్సరం చదువుతుంది. తన క్లాస్మేట్ అయినా రాహుల్ పుట్టిన రోజును జరిపిందనే ఆరోపణతో ప్రిన్సిపల్ విద్యార్థిని తండ్రి నరసింహులు తో మాట్లాడి ఇంటికి పంపినట్లు తెలిపారు. అనారోగ్యంతో ఉన్న వైష్ణవి ని వైద్య పరీక్షల అనంతరం ఇంటికి తీసుకు వచ్చినట్లు తెలిపారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఈ నెల 17న క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు చెప్పారు. చికిత్స పొందుతూ వైష్ణవి గురువారం మృతి చెందినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. మృతురాలి తండ్రి నరసింహులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ చెప్పారు.

## అక్రమ లే అవుట్ వెంచర్లు చేస్తే కఠినచర్యలు

### - బల్దియా సిటీ ప్లానర్ వెంకన్న

**వరంగల్ కార్పోరేషన్, మార్చి 22 ప్రభాతవార్త :**



అక్రమ లేఔట్ వెంచర్లు చేస్తే కఠినచర్యలు తప్పవని బల్దియా సిటీప్లానర్ వెంకన్న అన్నారు. శుక్రవారం నగరపరిధిలోని 31వ డివిజన్ శాయంపేట రెవెన్యూ గ్రామం సర్వే నంబర్ 350, 351లలో అనుమతులు పొందకుండా అక్రమంగా చేసిన లే ఔట్‌ను పట్టణ ప్రణాళిక విభాగం అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఖలీల్ ఆధ్వర్యంలో డీఆర్ఎఫ్ సిబ్బంది, జేసీబీ దోజర్ సహాయంతో వెంచర్లలో ఏర్పాటు చేసిన మట్టిరోడ్డు, హద్దురాళ్లను తొలగించి వారికి నోటీసులు జారీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ నగర పరిధిలో వెంచర్లు చేయాలనుకుంటే ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం టీఎస్ బి-పాస్ ద్వారా దరఖాస్తు చేసుకుని అనుమతులు పొందిన తరువాత మాత్రమే నిబంధనలకు లోబడి వెంచర్లు చేయడం, హద్దురాళ్ల ఏర్పాటు చేయడం వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని, నిబంధనలు బేఖాతరు చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్లాట్లు కొనుగోలు చేయాలనుకునే వారు నిబంధనల ప్రకారం లే ఔట్లకు అనుమతులు ఉన్న సమగ్ర సమాచారం తెలుసుకున్న తరువాతే కొనుగోలు చేయాలని, అక్రమ లేఔట్లలో ప్లాట్లు కొని ఇబ్బందులు పడి ఆర్థికంగా నష్టపోవద్దని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోల్డ్‌స్టోరేజీలో రైతుల మిర్చిబస్తాలను నిల్వచేసుకోవాలి

**వరంగల్ కలెక్టరేట్, మార్చి 22 ప్రభాతవార్త :**

రైతులు పండించిన మిర్చిపంటను మార్కెట్‌కు తరలించి మిర్చిబస్తాలను కోల్డ్‌స్టోరేజీలో నిల్వచేసుకోవాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు సోమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రైతుసంఘం వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వరంగల్ జిల్లా డీఆర్వోను కలిసి మెమొరాండం అందించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు తీసుకవచ్చిన మిర్చిపంటను ఈ మధ్యకాలంలో రైతుకు పూర్తిస్థాయిలో రైతు పండించిన మిర్చికి నాణ్యమైన ధర పలకకపోవడంతో ఈసంవత్సరం పండించిన పంటకు అనేక రకాల తెగులు సోకి దిగుబడి రాక రైతులు పెట్టిన పెట్టుబడి రాలేని పరిస్థితిలో ఉన్నారని, ఇలాంటి పరిస్థితుల్లో పండించిన పంటను అమ్ముకోవడానికి మార్కెట్‌కు తీసుకుని రాగా వ్యాపారస్తులు పంటకు ధర తగ్గించి కొనుగోలు చేస్తున్నారని అన్నారు. రైతులకు సరైన దర రాకపోవడంతో ధర వచ్చంత వరకు పండించిన పంటను కోల్డ్‌స్టోరేజీలో నిల్వ ఉంచుకునే పరిస్థితి వచ్చింది. దీంతో రైతులు కోల్డ్‌స్టోరేజ్ వద్దకు పంటను తీసుకుని వెళ్లగా కోల్డ్‌స్టోరేజీలన్నీ నిల్వలతో నిండి ఉన్నాయని యజమానులు చెబుతున్నారు. దీంతో రైతులు అయోమయంలోపడిపోతున్నారు. మిర్చి కొనుగోలు చేస్తున్న వ్యాపారుల బస్తాలను దిగుమతి చేస్తున్నారని సంఘ అధ్యక్షులు సోమిది శ్రీనివాస్ అన్నారు. కోల్డ్‌స్టోరేజీలో రైతులు పండించిన పంటలను రైతులు నిల్వచేసుకునే విధంగా మార్కెట్ అధికారులను పర్యవేక్షణ చేయించి రైతుల పంటలకు నష్టం వాటిల్లకుండా తగుచర్యలు తీసుకోవాలని, రైతులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు జెండా అబ్బయ్య, కమిటీ సభ్యులు కూచన కుమారస్వామి పాల్గొన్నారు.

## మధుమేహ వ్యాధి సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**వరంగల్ కలెక్టరేట్, మార్చి 22 ప్రభాతవార్త :**




మధుమేహ వ్యాధి సోకకుండా ప్రతీ ఒక్కరు వ్యాధికి సంబంధించిన తగు జాగ్రత్తలు తీసుకోవాలని డయాబెటీస్ స్పెషలిస్ట్, సీనియర్ ఫిజిషియన్ డాక్టర్ అజిత్ మహ్మద్ అన్నారు. సురక్ష హాస్పటల్ వైస్‌చైర్మన్ డాక్టరన తిరుపతిరెడ్డి సంరక్ష హాస్పటల్ మెడికల్ డైరెక్టర్ ప్రముఖ డయాబెటీస్‌స్పెషలిస్ట్ సీనియర్ ఫిజిషియన్ డాక్టర్ అజిత్ మహ్మద్ ఆధ్వర్యంలో శుక్రవారం పోచమ్మ మైదాన్‌సర్కిల్‌లో ఉచిత డయాబెటి పరీక్షలను నిర్వహించి అనంతరం మందులు పంపిణీ చేశారు. ఈ ఉచిత డయాబెటిక్ క్యాంపులో పోలా మహేష్ పాల్గొని వైద్య సేవలు అందించారు. ఈసందర్భంగా డయాబెటీస్ స్పెషలిస్ట్, సీనియర్ ఫిజిషియన్ డాక్టర్ అజిత్ మహ్మద్ మాట్లాడుతూ మారుతున్న జీవన శైలి, ఆహారపు లవాట్ల వలన మధుమేహ వ్యాధుల బారిన పడే వారి సంఖ్యరోజురోజుకు పెరుగుతుందన్నారు. ఈ మధుమేహ వ్యాధి సోకిన వారికి అలసటగా ఉండడం, తలనొప్పి, ఆకలి కాకపోవడం వంటి లక్షణాలతో గుర్తించవచ్చని, ఉచిత డయాబెటిక్‌లో సంరక్ష హాస్పటల్ వారిచే వరంగల్‌లో 21చోట్ల వేర్వేరుగా ఉచిత డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఉచిత క్యాంప్‌లో 133మందికి ఉచితంగా రక్తపరీక్షలు నిర్వహించి వైద్యసేవలు అందించడం జరిగిందని, అందులో 40మందికి మధుమేహం, రక్తపోటు ఉన్నట్లుగా గుర్తించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది సురేష్‌కుమార్, రవికిరణ్, నీరజ, స్రుజన్, మహేష్, రాజ్‌కుమార్, రవి, నీరజ, సుమలత, సారిక, రమాదేవి పాల్గొన్నారు.

## మృత కుటుంబానికి ఆర్థిక సహాయం

**భూపాలపల్లి, మార్చి22, ప్రభాతవార్త**

భూపాలపల్లి మండలం వజినపల్లి గ్రామానికి చెందిన గట్టు బుజ్జమ్మ చనిపోగా వారి పెద్ద కుమారుని స్నేహితులు శుక్రవారం ఆర్థిక సహాయం అందజేశారు. గొర్లవీడు స్కూల్ పూర్వ విద్యార్థులు సేకరించిన విరాళం రూ. 6 వేలను కుటుంబ సభ్యులు గట్టు శ్రీనివాస్‌కు అందజేయటం జరిగింది. ఈసందర్భంగా గట్టు బుజ్జమ్మ మృతి పట్ల సంతాపం ప్రకటించి ప్రగాడ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగ కుమారస్వామి, తోట రాజయ్య, దేవేందర్, సుధాకర్, సాంబయ్య, సదానందం, రాజు, విజేందర్, సంపత్, మహేందర్, యుగేందర్, వెంకట్రాజం, ప్రతాప్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## గుడుంబా స్థావరాలపై పోలీసులు దాడులు

మహాముత్తారం, మార్చి 22, ప్రభాతవార్త



మహాముత్తారం మండలంలోని గాజరంపల్లి లంబాడి తండాలో మహాముత్తారం (అడవి ముత్తారం) ఎస్సై మహేందర్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. దాడుల్లో 62 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని 1500 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. దాడుల్లో సివిల్ పోలీసులు, సిఆర్పిఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పీటిసి సమ్మయ్య..

చిట్యాల, మార్చి 22, ప్రభాతవార్త



మండలంలోని గిద్దె ముత్తారం గ్రామానికి చెందిన మృతుడు ఆవుల ఓదెలు మొదటి వర్ధంతి శుక్రవారం జరిగింది. కార్యక్రమానికి మాజీ జెడ్పీటిసి ఓరం సమ్మయ్య గ్రామ శాఖ నాయకులు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు నరసింగం, సత్యనారాయణ, శంకర్, లింగారావు, చేరాలు, మధురయ్య, రాజు, సారయ్య, భాస్కర్, రంజిత్, సమ్మయ్య, రాజపోశయ్య, మొండయ్య, మహేష్, మృతుడి కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ఎస్సైని కలిసిన కళాకారుల బృందం...

చిట్యాల, మార్చి 22, ప్రభాతవార్త



ఎస్సై శ్రావణ్ కుమార్ ను కవులు రచయితలు, కళాకారుల బృందం శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ శ్రావణ్ కుమార్ ను కలిసిన వారిలో చిట్యాల మండల కళాకారుల ఐక్యవేదిక అధ్యక్షుడు గూడెపు రజనీకాంత్, జానపద రచయిత దాసరపు నరేష్, వర్ధమాన గేయ రచయిత మేదర్ సునీల్, గాయకులు పుల్ల ప్రతాప్, అబ్బెంగుల సమ్మయ్య, తదితరులు ఉన్నారు.

## పోలింగ్ స్టేషన్‌లు సందర్శించిన ఆర్డీవో

నడికూడ,ప్రభాతవార్త:

నడికూడ మండలంలోని పోలింగ్ స్టేషన్‌లను పరకాల ఆర్డీవో డా.కె నారాయణ,నడికూడ తహశీల్దార్ జి.నాగరాజు రెవెన్యూ అధికారులతో సందర్శించారు.మండలంలోని పులిగిల్ల,చర్లపల్లి,నార్లాపూర్,వెంకటేశ్వర్లపల్లి గ్రామాల్లో పోలింగ్‌స్టేషన్‌లను సందర్శించి మౌళిక సదుపాయాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు,పరకాల తహశీల్దార్ ఏవి భాస్కర్,నడికూడ ఆర్ఐ హేమానాయక్ పాల్గొన్నారు.



## అక్కల్‌చెడలో పోషణపక్వాడ వేడుకలు

చెన్నారావుపేట, మార్చి 22, ప్రభాతవార్త

మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రాల్లో పోషణ పక్వాడ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని స్థానిక అంగన్‌వాడి టీచర్ల ఆధ్వర్యలో పలువురు గర్భిణీ స్త్రీలకు సీమంతాలు నిర్వహించి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులకు బాల్యం నుండే పోషణ ఎంతో ముఖ్యమన్నారు. పౌష్టికాహారం అందించడం వల్ల వారు ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. ఆరోగ్యంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. అలాగే చిన్నారులకు సకాలంలో వ్యాది నిరోదక టీకాలు వేయించాలని అవగాహన కల్పించి ప్రతిష్ట చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ తూటి పావని, అంగన్‌వాడి టీచర్లు మహిళలు పాల్గొన్నారు.



## నడికూడ చెక్‌పోస్టును ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

నడికూడ,ప్రభాతవార్త:



పార్లమెంట్ ఎన్నికల నేపద్యంలో పరకాల-హుజురాబాద్ రహదారిలో నడికూడ మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన ఎస్.ఎస్.టి చెక్‌పోస్టును హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శుక్రవారం మద్యాహ్నం ఆకస్మిక తనిఖీ చేశారు.రిజిస్టర్‌ను చెక్ చేసి వాహనాల తనిఖీ, సిబ్బంది విదుల వివరాలను పరిశీలించారు.వాహనాలను ఏ విదంగా తనిఖీలు చేస్తున్నారో సంబందిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. విదుల్లో ఉన్న సిబ్బందికి నిబందనలకు లోబడి విదులు నిర్వర్తించాలని సూచించారు. అలాగే చెక్ పోస్టు వద్ద సీసీ కెమెరాల ఏర్పాటును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పరకాల రెవెన్యూ డివిజనల్ అధికారి దా.కె నారాయణ, నడికూడ తహశీల్దార్ నాగరాజు,పరకాల తహశీల్దార్ ఏవి భాస్కర్, నడికూడ ఆర్ఐ హేమానాయక్ సంబందిత అధికారులు సిబ్బంది ఉన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే ఇక అంతే సంగతి

వరంగల్ ట్రాఫిక్ సిఐ కె.శ్రీధర్

**పోచమ్మ మైదాన్, మార్చి 22, ప్రభాతవార్త** వరంగల్ కమిషనర్ అంబర్ కిశోర్‌ఝూ ఆదేశాల మేరకు వరంగల్ ట్రాఫిక్ ఏసిపి టి.సత్యనారాయణ నేతృత్వంలో వరంగల్ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పరిధిలో 8 మంది మైనర్లు డ్రైవింగ్ చేస్తుండగా గుర్తించి శుక్రవారం జువెనల్ కోర్టులో చార్జిషీట్ ఫైల్ చేశారు. వారికి రెండు రోజులు బాలల అబ్జర్వేషన్ హోంకి పంపిచారు. ఈ సందర్భంగా వరంగల్ ట్రాఫిక్ సిఐ కె.శ్రీధర్ మాట్లాడుతూ పిల్లల ఉన్నతమైన భవిష్యతుకు నాణ్యమైన విద్యను అందించి వారి మనుగడకు తోడ్పడాలే తప్ప తల్లిదండ్రులు తమ పిల్లల మీద గారాబంతో ఖరీదైన వాహనాలు వారికి ఇవ్వడం ద్వారా వారు ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించడం చట్టరీత్యా నేరమన్నారు. ఇందుకు గాను తల్లిదండ్రులు కూడా బాధ్యత వహించాల్సి ఉంటుందని, ట్రాఫిక్ నియమ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.






కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహముత్తారం

## గంగారంలో గుడుంబా స్థావరాపై పోలీసుల దాడులు

కాటారం, మార్చి 22, ప్రభాతవార్త



కాటారం మండలంలోని గంగారం గ్రామంలో గుడుంబా స్థావరాలపై కాటారం పోలీసులు దాడులు చేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలో ప్రశాంతత కోసం దాడులు నిర్వహిస్తున్నట్లు కాటారం సిఐ నాగార్జున రావు, కాటారం ఎస్సై మ్యాక అభినవ్ తెలిపారు. దాడుల్లో భారీగా గుడుంబా సామాగ్రి స్వాధీనమైనట్లు తెలిపారు. వారితో పాటు సిఆర్పిఎఫ్ జవాన్‌లు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీ పట్టివేత...

కాటారం, మార్చి 22, ప్రభాతవార్త



కాటారం మండలంలోని మద్దులపల్లి చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా గంగారం మూలమలుపు నుండి కాటారం మీదుగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక ఇసుక టిప్పర్ ను పట్టుకున్నట్టు కాటారం ఎస్సై అభినవ్ తెలిపారు. టిప్పర్ డ్రైవర్, టిప్పర్ యజమాని గాజుల విక్రమ్ పై కేసు నమోదు చేయడంతో పాటు వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు వాహనాన్ని సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. అనుమతులు లేకుండా అక్రమ ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కాటారం ఎస్సై అభినవ్ హెచ్చరించారు.

## పోలీసుల ముమ్మర తనిఖీలు...

చిట్యాల, మార్చి 22, ప్రభాతవార్త



ఎస్ఐ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడళ్లో పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపద్యంలో ఎస్ఐ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలను నిరంతరం ముమ్మరంగా కొనసాగించారు. డబ్బు, మద్యం తరలింపు పై ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రైవర్లు లైసెన్సులతో పాటు వాహనానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. పరిమితికి మించి ప్రయానికులను తరలించరాదని తెలిపారు. ఎస్ఐ వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## మాదిగల ఎదుగుదలను అడ్డుకున్నది కడియం శ్రీహరే

### ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ



ప్రభాతవార్త–బాలసముద్రం: గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్లో శుక్రవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ వరంగల్ బిడ్డగా వరంగల్ జిల్లాకు చెందిన వాడిగా ఇక్కడ రాజకీయల గురించి మాట్లాడుతానని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మాదిగల రాజకీయ ఎదుగుదలను అడ్డుకున్నది కడియం శ్రీహరి. 40 ఏళ్లుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కడియం శ్రీహరి మాదిగ అని చెప్తూ రాజకీయంగా ఎదుగుతూ వచ్చారని అన్నారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన రాజకీయ నాయకులను వాడుకుంటూ ఈ స్థాయి వారకి కడియం శ్రీహరి వచ్చారని అన్నారు. ఇప్పటివరకు ఏ ఒక్క మాదిగ బిడ్డను కడియం శ్రీహరి ఎదగనివ్వలేదు, ఎదగనివ్వడు. మాదిగల పేరు చెప్పుకొని కడియం శ్రీహరి రాజకీయంగా ఎంతో లబ్ధి పొందారన్నారు. తాటికొండ రాజయ్యను రాజకీయ కుట్రాలతో కడియం శ్రీహరి మోసం చేశరని అన్నారు. తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య ఎదగడం పట్ల మాదిగల అందరికి గర్వకారణమని అన్నారు. తాటికొండ రాజయ్యను మళ్ళీ కేసీఆర్ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చేవారు కానీ కడియం శ్రీహరి వల్లనే రాజయ్యను భర్తరఫ్ చేశరన్నారు.

## బిజెపి గెలుపును ఏ శక్తి ఆపలేదు..

### తెలంగాణలో డబుల్ డిజిట్ సీట్లు ఖాయం

### బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడు పాలకుర్తి తిరుపతి

**పరకాల, మార్చి 22, ప్రభాతవార్త**

మూడోసారి కేంద్రంలో ప్రధాని మోదీ నేతృత్వంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని బిజెపి గెలుపును ఏ శక్తి ఆపలేదని బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడు పాలకుర్తి తిరుపతి ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరుసగా మూడోసారి కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ప్రజలు సంకల్పంతో ఉన్నారని అన్నారు. ఆ సంకల్పాన్ని అందిపుచ్చుకుని ప్రజలకు కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందరికి అందేలా చూడాలని అన్నారు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన గ్యారెంటీలు అమలు చేయడంలో విఫలం అయిందన్నారు. రైతుబంధు, రుణమాఫీ అమలు చేయలేదని మహిళలకు 2వేల 5వందల నగదు పంపిణీ ఉచిత కరెంట్ అమలులో ఘోరంగా విఫలం అయిందని విమర్శించారు. కాంగ్రెస్ గ్యారెంటీల అమలును ప్రశ్నిస్తుంది తెలంగాణ పేరుతో ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ అవినీతి, ప్రస్తుత కాంగ్రెస్ ఈ 5 ఏళ్లలో రాష్ట్రాన్ని మరింత లూటీ చేస్తుందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తామని చెప్పారు. ఈ సారి బిజెపి సొంతంగా 400 సీట్లు గెలిచేలా రాష్ట్రంలో డబుల్ డిజిట్ సీట్లు గెలుచుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.



## క్రీడాకారునికి దక్కని క్రీడా కార్పొరేషన్ చైర్మన్

### ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు అజీజ్‌ఖాన్‌కి మొండి చెయ్యి

### నికార్సైన కాంగ్రెస్ కార్యకర్త... పది సంవత్సరాలుగా కార్పొరేటర్‌గా అనుభవం

### ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు

### అన్ని అర్హతలు కలిగి అజీజ్‌ఖాన్‌కి క్రీడా కార్పొరేషన్ ఇవ్వాలి



ప్రభాతవార్త– సుబేదారి: శుక్రవారం హన్మకొండలోని జవహార్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ బాధ్యులు నిర్వహించిన సమావేశంలో 40 సంవత్సరాలుగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఎన్నో కీర్తి ప్రతిష్టలను తెచ్చిపెట్టిన క్రీడాకారుడు ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు అజీత్‌ఖాన్‌కి క్రీడా కార్పొరేషన్ చైర్మన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అజీజ్‌ఖాన్ ఒక క్రీడాకారునిగా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన రాష్ట్ర స్థాయిలో కబడ్డీ అసోసియేషన్లో బాధ్యతలు నిర్వహిస్తూ క్రీడారులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ క్రాడాభిమానిగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షునిగా వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీగా రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా 10 సంవత్సరాలు కార్పొరేటర్ ఉమ్మడి వరంగల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. అజీజ్‌ఖాన్‌కు రాష్ట్ర స్థాయిలో క్రీడల్లో ఎంతో మందితో సత్సంబంధాలు కలిగి కాంగ్రెస్ పార్టీలో ఒక నికార్సైన కార్యకర్తగా ఉన్న అజీత్‌ఖాన్ కార్పొరేటర్‌గా ఉన్న సమయంలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించి వేసవికాలంలో క్రీడా శిబిరాలు నిర్వహించి స్పోర్ట్స్ స్పేస్ సెంటర్‌ను ప్రారంభించిన క్రీడాకారుడు అజీత్‌ఖాన్ అని ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ పక్షాన అజీజ్‌ఖాన్‌కి రాష్ట్రస్థాయి క్రీడా కార్పొరేషన్ చైర్మన్ ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రులు కొండా సురేఖ సీతక్క ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్‌నాగరాజుకి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి కైలాష్‌యాదవ్, హ్యాండ్‌బాల్ సెక్రటరి శ్యామల పవన్‌కుమార్, కోశాధికారి తోట శ్యామ్, అథ్లెటిక్స్ సెక్రటరీ ఆకుల సారంగపాణి, నెట్ బాల్ సెక్రటరి కందుల స్నుజన్, సతీష్, బన్ని, లక్ష్మణ్‌తో పాటు క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.





## క్షుద్ర పూజల కలకలం..

**పరకాల, మార్చి 22, ప్రభాతవార్త**

టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో ప్రపంచం ముందుకు సాగుతున్నా కొంతమంది క్షుద్ర పూజలు చేయడం కలకలం రేపుతోంది. సైన్స్ శరవేగంగా అభివృద్ధి చెందుతూ అంతరిక్షంలో దూసుకుపోతున్నా.. మూఢనమ్మకాలు మాత్రం ప్రజలను వెంటాడుతూనే ఉన్నాయి. క్షుద్ర పూజల పేరుతో సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఇలాంటి ఘటనలు నిత్యం ఎక్కడో ఒకచోట వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. తాజాగా... పరకాల మండలంలోని వెంకటాపురం గ్రామంలో శుక్రవారం క్షుద్ర పూజలు కలకలం సృష్టించాయి. ఆ గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుని ఇంటి ఎదుట క్షుద్ర పూజల ఆనవాళ్లు ఉండడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పసుపు, కుంకుమ, మనిషి బొోమ్మలు, మంత్ర తంత్రాలతో చేసిన ఆనవాళ్లు కనిపించడంతో గ్రామస్తులు భయాందోళనలకు గురవుతున్నారు. రాత్రి బయటకు వెళ్లేందుకు జంకుతున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ ఘటనపై గ్రామస్తులు ఎవరు చేసి ఉంటారు..? పోకిరీలు చేసి ఉంటారా..? భయపెట్టేందుకు చేశారా అంటున్నారు. దీనిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నామని గ్రామస్తులు తెలిపారు.






## భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు



ప్రభాతవార్త–బాలసముద్రం: వరంగల్‌లోని శ్రీ భద్రకాళీ అమ్మవారిని శుక్రవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా సామాన్య భక్తులతో పాటు క్యూలైన్లో వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు.

## పర్వతగిరి అంగడి వేలం ఖరారు



**పర్వతగిరి, మార్చి 22, ప్రభాతవార్త**

వరంగల్ జిల్లా పర్వతగిరి అంగడి వేలం ఖరారు అయినట్లు స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో శంకర్ తెలిపారు. 2024–2025 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 8 లక్షల 10వేలకు నర్సంపేటకు చెందిన పాలకుర్తి ప్రభాకర్ దక్కించుకున్నట్లు చెప్పారు. సరైన వేలం పాట రానందున గ్రామపంచాయతీకి సంబంధించి 20 రూములకు ఈ నెల 28న తిరిగి వేలంపాట నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు రాజు, మహేంద్ర, ఎంపీఓ పాక శ్రీనివాస్, సెక్రటరీ రఘు, సిబ్బంది కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్

ప్రభాతవార్త– సుబేదారి: శుక్రవారం రోజు తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ వేయి స్తంబాల గుడి అర్చకుడు గంగుల ఉపేంద్రశర్మ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి తెలంగాణలోని ఆలయాల్లో పనిచేసే అర్చకుల యొక్క వేతనాలను పెంచి వారి యొక్క కుటుంబాల్లో వెలుగులు నింపాలని ముఖ్యమంత్రికి విన్నవించుకున్నారు. తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ వేయి స్తంబాల దేవాలయ ప్రధాన అర్చకులు బ్రాహ్మణ సేవాసమితి గౌరవ అధ్యక్షుడు గంగు ఉపేంద్రశర్మ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని కలిశారు. అర్చక ఉద్యోగుల సమస్యల గురించి వారి యొక్క వేతనాల గురించి వారికి తెలియజేసి అలాగే నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ చేశారు.



# పదేళ్ల పాలనలో అవినీతి మచ్చలేని బిజెపి ప్రభుత్వం

## బిజెపి పార్లమెంట్ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్

## దేశం కోసం మరోసారి మోదీ పాలన రావాలి

## బిజెపి మాజీ ఎమ్మెల్యే క్లస్టర్ ఇంచార్జీ ధర్మారావు



**ములుగు, మార్చి 22, ప్రభాతవార్త :**
పదేళ్ల మోడీ పాలనలో అవినీతి మచ్చలేని ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అని మాజీ ఎంపీ, మహబూబాబాద్ ఎంపీ బిజెపి అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని డీఎల్ఆర్ ఫంక్షన్ హాలులో శుక్రవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు, క్లస్టర్ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, బిజెపి ఎంపీ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్ అన్నారు. 2014 నుండి 2024 వరకు పదేళ్ల బీజేపీ పాలనలో ప్రతిపక్షం అవినీతి ఆరోపణలు చేయలేని సుపరిపాలన సాగించారన్నారు. ప్రధాని మోడీ కారణజన్ముడని, ఆ పరమాత్ముడు శ్రీరాముని అంశంతోనే దేశంలో మంచి మార్పులు సాధ్యమయ్యాయని తెలిపారు. మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి సీతారాం నాయక్‌నైనా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. 500 ఏళ్ల పెండింగ్‌లో ఉన్న అయోధ్య రామమందిర నిర్మాణం పూర్తయిందని, 370 ఆర్టికల్ రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దు తదితరాల చారిత్రక నిర్ణయాలతో ప్రధాని మోడీ దేశ ప్రజలకు భరోసాగా నిలిచారని తెలిపారు. భారత దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలిపిన ఘనుడు మోడీ అని, కరోనా సమయంలో ప్రపంచానికి వ్యాక్సిన్ ఎక్స్‌పోర్టు చేసిన గొప్ప నాయకుడని వారు కొనియాడారు. ములుగు జిల్లా వెంకటాపూర్ బిడ్డగా మీ ముందుకు వస్తున్నానని, తాను ప్రొఫెసర్ గా చెప్పిందే చేశానన్నారు. ప్రపంచ గుర్తింపు పొందిన సమ్మక్క సారలమ్మ గిరిజన విశ్వవిద్యాలయం కోసం తాను కృషి చేశానని, బిజెపి అమలు చేసిందన్నారు. ములుగు ప్రాంతానికి కేంద్రీయ విశ్వవిద్యాలయం, పాలిటెక్నిక్ విద్యాసంస్థల ఏర్పాటు పత్రాలు తీసుకొచ్చిన తీసుకొచ్చినా పట్టించుకున్న పాలకులు లేరన్నారు. మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు మాట్లాడుతూ ములుగు నియోజకవర్గంలో 303 బూతులు ఉన్నాయని, ప్రస్తుతం 303 సీట్లు గెలిచిందని వచ్చే ఎన్నికల్లో మారోసారి గెలిపించుకోవాలన్నారు. బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు గరికపాటి బీజేపీ అంటేనే క్రమశిక్షణతో కూడుకున్న పార్టీ అని, సాధారణ కార్యకర్త నుంచి ప్రధాని వరకు అందరూ సిద్దాంతాలకు కట్టుబడ ఉంటారని తెలిపారు. బిజెపి కార్యకర్తలు కష్టపడి ఎంపీ ఎలక్షన్‌లో భారీ మెజార్టీతో బిజెపిని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ మస్కు శ్రీనివాస్ రెడ్డి, ములుగు ప్రభారి పోలేపల్లి సరోత్తం రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీర క్రిష్ణవేణి నాయక్, చింతలపూడి భాస్కర్ రెడ్డి, ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం, గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, భూక్య రాజు నాయక్, భూక్య జవహర్ లాల్, అజ్మీర ప్రహ్లాద్, బానోతు దేవిలాల్, బాదం కుమార స్వామి, దొంతిరెడ్డి రాకేష్ రెడ్డి, జాడీ రామరాజు నేత, జినుకల కృష్ణాకర్ రావు, చల్లూరి మహేందర్ రావు, చింతలపూడి కొండారెడ్డి, గూడెపు సంతోష్, శీలమంతుల రవీంద్రచారి, జిల్లా పదాధికారులు ఏనుగు రవీందర్ రెడ్డి, అల్లె శోభన్, ఇమ్మడి రాకేష్ యాదవ్, బైకాని మహేందర్, సూర్యదేవర విశ్వనాథ్, విజేందర్, కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

# కనులపండువగా శ్రీ చక్రస్నాన వేడుకలు



**కాజీపేట, ప్రభాతవార్త**
కాజీపేట పట్టణంలోని చైతన్యపురి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో చివరిరోజైన శుక్రవారం నిర్వహించిన శ్రీ చక్రస్నాన వేడుకలను భక్తులు భక్తిశ్రద్దలతో తిలకించారు. అంతకు ముందు ప్రత్యేక పూజలు చేశారు. వేదమంత్రోచ్చరణలతో బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించిన రుత్వికులను, వైదిక కైంకర్యవరులను ఆలయ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులైన పంజాల అశోక్‌కుమార్, మేజర్ వడ్డెపల్లి నరేందర్, ఇతర కమిటీ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. 18 నుంచి 22వ తేదీ వరకు కొనసాగిన బ్రహ్మోత్సవాలతో చైతన్యపురిలో పండుగవాతావరణం నెలకొంది. ఉత్సవాల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని పూజలు చేశారు. కోలాటాలతో అలరించారు. సహస్రదీపాలంకరణతో దేవాలయం దేదీప్యమానంగా వెలుగొందిండి. కాలనీకి చెందిన చిన్నారులు సందడి చేశారు. యూత్ అంతా ఈ ఉత్సవాల్లో పాల్గొనడం విశేషం.

# లక్ష్మీదేవిపేటలో పోషణ పక్వాడ కార్యక్రమం

## ఆహారంలో చిరుధాన్యాలు చేర్చుకోవాలి

## ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కమరున్నీసా బేగం




**వెంకటాపూర్, మార్చి 22, ప్రభాతవార్త :**
వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో పోషణ పక్వాడా కార్యక్రమం అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కమారున్నీసా బేగం మరియు హైస్కూల్ హెచ్.ఎం, ఏఎన్ఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం తినే ఆహారంలో చిరుధాన్యాలను చేర్చుకోవాలని సూచించారు. పౌష్టికాహారంతోనే సంపూర్ణ అరోగ్యం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కె. మాధవి, ఎం. సంధ్య, ఏ. రజనీ, డి. సబిత, ఇ. గీత, ఆశావర్కర్లు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాది నిరోధక టీకాలు వేయించాలి

**నర్సంపేట, మార్చి 22, ప్రభాతవార్త**



మండలంలోని కమ్మపల్లి గోపాలమిత్ర సెంటర్‌లో పశువులకు ఉచిత గాలికుంటూ వ్యాది నిరోదక టీకాలు విడి బానోజీపేట ఆసుపత్రి సిబ్బంది, గోపాలమిత్ర ఆధ్వర్యంలో వేయడం వేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బానోజీపేట డాక్టర్ వింద్య, జె.సత్య నారాయణ, జయరామ్(ఓఎస్) అన్వేష్(ఓఎస్), పెండ్యాల సురేందర్ గోపాలమిత్ర నర్సంపేట జడ్పిటీసీ కోమాండ్ల జయమ్మ, రైతులు పాల్గొన్నారు. డా.వింద్య మాట్లాడుతూ రైతు సోదరులు ఉచిత గాలికుంటూ టీకాలు వినియోగించుకోవాలన్నారు. 50 పశువులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో రైతులు కోమాండ్ల రఘుపతిరెడ్డి, సాంబరాతి రవి, మిట్టగడుపుల సాంబయ్య, మల్లమ్మ, తడక రాజు పాల్గొన్నారు.

# ఐలమ్మ విగ్రహాన్ని దొంగిలించడం హేయమైన చర్య

## దుండగులను వెంటనే అరెస్టు చేయాలి

## తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ

## తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ తెలంగాణ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్డెపల్లి సారంగపాణి




**ములుగు, మార్చి 22, ప్రభాతవార్త :**
హైదరాబాద్ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని జ్యోతినగర్, దోబీ ఘాట్ దగ్గర చాకలి ఐలమ్మ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసి ఐలమ్మ విగ్రహాన్ని దొంగిలించడం హైయమైన చర్య అని, వారిని పోలీసులు గుర్తించి అరెస్టు చేయాలని తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్ అండ్ తెలంగాణ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్డెపల్లి సారంగపాణి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పోరాటంలో క్రియాశీల ఉద్యమాన్ని నిర్వహించిన వీర వనిత తెలంగాణ తల్లిగా గుర్తించబడ్డ చాకలి ఐలమ్మ విగ్రహాన్ని పునర్నిర్మాణం జరిపించాలని ఆయన తెలిపారు. లేని ఎడల అన్ని రజక సంఘాలను కలుపుకొని తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# మత్స్య పారిశ్రామిక సహకార

## సంఘం జిల్లా అధ్యక్షుడి సాదు రఘు

## ఉపాధ్యక్షుడి గా పులుగుజ్జు వెంకన్న



**ములుగు, మార్చి 22, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా కేంద్రంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికల్లో ములుగు మండలం బండారుపల్లి గ్రామానికి చెందిన సాదు రఘు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పాలకవర్గ డైరెక్టర్లుగా అలువాల ఐలయ్య, ఎల శ్రీకాంత్, కర్ల శ్రీనివాస్, తీగల వీరన్న, దండబోయిన రఘుపతి, మాటూరి నాగేంద్రబాబు, మేకల బోయిన సాంబశివరావు, సాద శంకర్, సాదం రవి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల నిర్వహణ డిసిఓ సర్దార్ సింగ్ ఆధ్వర్యంలో జరిగింది. కాగా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైనా సాదు రఘుకు, ఉపాధ్యక్షుడిగా పులుగుజ్జు వెంకన్న లకు కాంగ్రేస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ శానబోయిన అశోక్ శుభాకాంక్షలు తెలిపారు.

# అనారోగ్యంతో మృతి చెందిన బానోత్ డోలి

## స్వగ్రామం గాంధీనగర్‌లో అంత్యక్రియలు

## అంత్యక్రియలకు హాజరైన పత్తిపల్లి ఎంపీటీసీ

## అట్రాసిటీ జిల్లా కమిటీ సభ్యుడు మహేష్ నాయక్



**ములుగు, మార్చి 22, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన బానోతు డోలి (70) అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలి స్వగ్రామంలో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు కన్నీటి వీడ్కోలు నడుమ ఆమె అంత్యక్రియలు ఘనంగా జరిగాయి. ఈ దహన సంస్కారాలకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ములుగు జిల్లా కమిటీ సభ్యుడు, పత్తిపల్లి ఎంపీటీసీ నూనావత్ మహేశ్ వనిత నాయక్ దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ ఆత్మీయతను పంచిన మానవతా (మాతృ) మూర్తి డోలి అమ్మగారని ఆయన పేర్కొన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన తెలిపారు. ఈ దహన సంస్కారాల కార్యక్రమంలో అంగోతు బాలు బిందు నాయక్, ఇస్లావత్ కిరణ్ స్రవంతి నాయక్, కుటుంబ సభ్యులు లక్ష్మానాయక్, వెంకట్, రాము, గాంధీ నగర్ మాజీ సర్పంచ్, ఎంపీటీసీ రామంచందర్ గ్రామస్థులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నేతలు

**పరకాల, మార్చి 22, ప్రభాతవార్త**
బిజెపి పట్టణ 36 బూత్ అధ్యక్షుడు ముత్యాల దేవేందర్ మేనల్లుడు బిజెపి యువ నాయకులు కూరాకుల నితీష్ శనివారం మృతి చెందారు.ఆయన కుటుంబాన్ని బిజెపి నేతలు శుక్రవారం పరామర్శించారు.ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం మృతుని చిత్రపటానికి పూలతో నివాళులర్పించి కుటుంబ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్‌పి జయంత్ లాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, పట్టణ ఉపాధ్యక్షుడు సంఘ పురుషోత్తం, నాయకులు దండు సురేష్, గొల్కొండ రాజులు పాల్గొన్నారు.

# వైభవంగా ఆలయ శిఖర పుణ: ప్రతిష్టామహోత్సవం



**ఏటూర్‌నాగారం,మార్చి 22, ప్రభాతవార్త:** స్థానిక శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయ శిఖర మహా సుదర్శనచక్ర పుణ: ప్రతిష్టా మహోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నాగేశ్వరరావు శర్మ హయగ్రీవాచారి, మురళీమోహన్, మణికంఠ శర్మ బృంధం ఆధ్వర్యంలో మహా సుదర్శన చక్రానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 7. గంటలకు గణపతి పూజ, చతుర్స్థాన మండపార్చన, అగ్ని ప్రతిష్టాపన, మూల మంత్ర దేవతా హోమంలు నిర్వహించి ఉదయం 10. 2 నిమిషాలకు వేద మంత్రోశ్చరణల నడుమ భక్తుల కోలాహలంలో అత్యంత వైభవంగా సురదర్శన చక్ర పుణ: ప్రతిష్టాపన మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. పుష్పాభిషేకం నిర్వహించి వేధ ఆశీర్వచనాలు నిర్వహించి భక్తులకు తీర్థ, ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మోడెం రమేష్‌గౌడ్, అలువాల శ్రీనివాస్, దీన బాంధవ స్వామి, బాల్య ప్రసాద్, కత్తెర శ్రీను, పోగుల లక్ష్మీ నారాయణ, పెండ్యాల సంతోష్, ఉప్పల సాంబయ్య, చెన్నా రాంబాబు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# ఏటూరునాగారం వార్త

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## ఇఫ్తారు విందులో పాల్గొన్న పెద్ది



**ఖానాపురం, మార్చి 22, ప్రభాతవార్త**

రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ మైనార్టీ నాయకుడు అజాజ్ ఇఫ్తారు విందు శుక్రవారం ఏర్పాటు చేయగా ఈ విందుకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్ జడ్పీటిసి బత్తిని స్వప్న శ్రీనివాస్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటరామ్‌నర్సయ్య, సొసైటి వైస్ చైర్మన్ దేవినేని వేణు కృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షులు మజ్జిగ అశోక్, బోడ పూలు,రామస్వామి, మౌలానా, గులాంబాబా, బాబాతో పాటు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం



**తరిగొప్పుల, మార్చి22 ప్రభాతవార్త :** కేంద్రంలోసుస్థిర పాలన బీజేపీతోనే సాధ్యమని భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి డా.బూర నర్సయ్యగౌడ్ అన్నారు. మండలకేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బూర నర్సయ్యగౌడ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాలులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 17సీట్లతోఅధిక మెజార్టీతో రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కమలంపువ్వురు గుర్తుకు ఓటువేసి గెలిపించేందుకు ప్రతీ ఒక్కరు సన్నద్దులు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు, జిల్లా ప్రభారి వీరారెడ్డి, పార్టీ కార్యవర్గ సభ్యుడు ఉడుగుల రమేష్, దేవరాజ్ ఎల్లయ్య, రాంకోటినాయకన, బల్ల శ్రీనివాస్, బండప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటుహక్కు సద్వినియోగపర్చుకోవాలి




**తరిగొప్పుల, మార్చి22 ప్రభాతవార్త :** మండలకేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి ప్రైమరీ స్కూల్ వరకు ఓటర్లకు ఓటుహక్కు అవగాహన ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో కిష్టయ్య అవగాహన కల్పిస్తూ 18సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్క పౌరులు బీఎల్ఓల దగ్గర ఓటుహక్కు నమోదు చేసుకోవాలని, ఓటును సద్వినియోగపర్చుకోని ఎనిననకలలో ఓటరు శాతం వందశాతం పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆలేటి దేవేందర్, ఆర్ఐ రవీందర్, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మీ, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు స్వచ్ఛమైన నీటిని ఉపయోగించాలి



**రఘునాథపల్లి, మార్చి22 ప్రభాతవార్త :** మండల ప్రజలు శుద్ధమైన స్వచ్ఛమైన నీటిని మాత్రమే ఉపయోగించి తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ కమలాహాసన్ అన్నారు. శుక్రవారం ప్రపంచ నీటి సంరక్షణ దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యసిబ్బంది కొరకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైద్యాధికారి పాల్గొని నీటిసంరక్షణపట్ల సిబ్బందికి అవగాహన కల్పించారు. నేటినుంచి 27వ తేదీ వరకు ఆరోగ్య ఉపకేంద్రాలలో పనిచేసే సిబ్బంది నీటివినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్ర సూపర్‌వైజర్‌లు బిక్కునాయక్, ఝాన్సీరాణి, సులోచన, హెల్త్ అసిస్టెంట్ విష్ణువర్ధన్‌రెడ్డి, పాండరి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి



**నెక్కొండ, మార్చి 22, ప్రభాతవార్త**

మండలంలోని చంద్రుగొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిండ్ల మల్లారెడ్డి కుమారుడు సుధన్‌కుమార్తె వివాహానికి హాజరై నూతన వదూవరులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశీర్వదించారు. ఆయనతో పాటు పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, ఓబీసీ సెల్ జిల్లాప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గై.లక్ష్మణ్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు లావుడ్య తిరుమల్, మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి శివకుమార్, కొల్లి వెంకటసుబ్బారెడ్డి, రావుల మైపాల్‌రెడ్డి, గడదాసు వేణుగోపాల్, ఆవుల శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్ గొల్లపల్లి మాజీ సర్పంచ్ కడబోయిన రమేష్, బక్కి నరేష్, వడ్డె సురేష్, తంశెట్టి సాంబయ్య, గోక అనిల్, కోండ్ర కట్టమలు, బుద్దె సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యువజన కాంగ్రెస్ అధ్యక్షుని పుట్టినరోజు వేడుకలు

**నెక్కొండ, మార్చి 22, ప్రభాతవార్త**

నెక్కొండ అంబేద్కర్ సెంటర్‌లో యూత్ కాంగ్రెస్ నెక్కొండ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ పుట్టిన రోజు వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ పాల్గొని కేక్ కట్ చేసి తనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, ఓబిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడ్య తిరుమల్, మండల నాయకులు వేణుగోపాల్, కుసుమ చెన్నకేశవులు మెట్టు నరసింహారెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గై.లక్ష్మణ్, ఆవుల శ్రీనివాస్, రావుల మహిపాల్‌రెడ్డి, బొడ్డుపల్లి యాదగిరి, బొల్లబోయిన సురేష్, కమల్, చిన్నూరి కార్తిక్, మోతే విక్కి, బాల్నె ప్రశాంత్ తదితరులు పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొని సింగం ప్రశాంత్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.



## పార్లమెంట్ ఎన్నికల్లో కమలం జెండా ఎగరాలి

**బచ్చన్నపేట, మార్చి22 ప్రభాతవార్త :** జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కమలం పువ్వుజెండా ఎగురవేయాలని బీజేపీ ఎంపీ అభ్యర్థి బూరనర్సయ్యగౌడ్ అన్నారు. శుక్రవారం స్థానిక లిమ్రా గార్డెన్‌లో మండలపార్టీ అధ్యక్షుడు చిమ్ముల నరేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. దేశంలో మోడీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ పేదలకు చేరువైన ఏకైక పార్టీ బీజేపీ అన్నారు. రాష్ట్రంలో అత్యధికసీట్లు బీజేపీ పార్టీని గెలిపించాలని అందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు కేవీఎల్ఎన్.రెడ్డి, బేజాడి బీరప్ప, నియోకజవర్గ ఇన్‌చార్జి బల్లశ్రీనివాస్, సురేష్‌గౌడ్, కొంతం శ్రీనివాస్, సద్దిసోమిరెడ్డి, బేజాడి సిద్దులు, సత్యనారాయణ, రాజు, శ్రీనివాస్, మహేష్ పాల్గొన్నారు.



# వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

**- జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా..**
**- నీటి సమస్య ఉన్న గ్రామాలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి..**
**- బోర్లు, హ్యాండ్ పంపులకు మరమత్తులు చేసి వినియోగంలోకి తీసుకురావాలి...**
**- త్రాగు నీరు వృధా కాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలి..**
**- మంచినీటి సరఫరలో ఎండ్ టు ఎండ్ ప్లానింగ్ ఉండాలి..**
**- నీటి సమస్య ఏర్పడితే అధికారులపై చర్యలు తప్పవు..**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



వేసవిలో మంచి నీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. వేసవిలో మంచినీటి సమస్య రాకుండా చేపట్టాల్సిన చర్యలపై శుక్రవారం కలెక్టర్ కార్యాలయం నుండి రెవెన్యూ, పంచా యితి రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, మండల ప్రత్యేక అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు సత్వరమే చర్యలు చేపట్టాలని అన్నారు. వేసవిలో నీటి సమస్య ఉన్న గ్రామాలను ముందే గుర్తించి యుద్ధ ప్రాతిపదికన గ్రామాలలో ఉన్న జనాభాకు అనుగుణంగా నీటి సరఫరకు ఏర్పాట్లు చేయా లన్నారు. గ్రామాలలో నిరుప యోగంగా ఉన్న బోర్లు, చేతి పంపులను మరమత్తులు చేపట్టి ప్రజలకు అందు బాటులోకి తీసుకురావాలని తెలిపారు. త్రాగునీరు వృధా కాకుండా గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గత సంవత్సరం నీటి ఎద్దడిని ఎదు ర్కొన్న గ్రామాలను ముందే గుర్తించి ప్రత్యా మ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామ స్థాయిలో ఉన్న నీటి సమస్యలపై పంచాయితీ కార్యదర్శి, ఎంపీఓలు, గ్రామపంచాయితీ ప్రత్యేక అధికారులను పూర్తి అవగాహన కలిగి ఉండాలని పైప్ లైన్ లీకేజీలు ఆరికట్టి, నీరు వృధా కాకుండా రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. నూతనంగా నిర్మించిన గృహాలకు నూతన పైపులైన్ ఏర్పాటుకు ప్రతి పాదనలు అందచేయాలని అన్నారు. ఆర్డ బ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధి కారులు గ్రామాలలోని ఓహెచ్ఎస్ వాటర్ ట్యాంకులను నెలలో మూడుసార్లు క్లీనింగ్ ప్రక్రియ చేపట్టి క్లోరినేషన్ చేయాలని ఆదే శించారు. మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన నీటిని అందివ్వాలని ఆయన తెలిపారు. గ్రామా లకు నీటి సమస్య ఏర్పడితే స్థానిక గ్రామపంచాయితీ ప్రత్యేక అధికారి పంచాయతీ కార్యదర్శి ఎంపిఓ ఎంపీ డివోలపై చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. గ్రామాలలో నూతన సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం జరిగే టప్పుడు మంచినీటి సరఫరా పైపు లైన్లు దెబ్బ తినకుండా ముందస్తు సమాచారం ఆర్‌డబ్ల్యూఎస్ ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ అస్తులను కాపాడుకోవాలని, ఎక్కడైనా మంచినీటి పైపు లైను పగిలిపోతే సంబంధిత శాఖ ద్వారానే మరమత్తులు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. నూతన డ్రైనేజీలు సిసి రోడ్ల నిర్మాణం జరిగేటప్పుడు పంచాయితీ కార్యదర్శులు పర్యవేక్షించాలన్నారు. ప్రతి రోజు గ్రామాలో నీటి సరఫరాలో ఏమైన సమస్యలు వస్తే తక్షణమే అట్టి వివరాలను ఎంపీడీవోలకు తెలియ చేసి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. రాబోయే. మూడు నెలలు ప్రజలు మంచి నీటిని పొదుపుగా వాడు కోవాలని నీరు వృధా చేయకుండా అవగాహన కల్పించాలని తెలిపారు. మంచినీటి సమస్య వచ్చిన ప్రాంతాల్లో ఎంపిడిఓ, ఆర్‌డ బ్ల్యూఎస్, మండల ప్రతేక అధికారులు పర్యటించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టా లన్నారు. ఈ సమావేశంలో జడ్పి సీఈఓ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, ఆర్‌డ బ్ల్యూఎస్ ఈఈ నిర్మల, జిల్లా ఉద్యాన అధికారి అవినాష్, మండల ప్రత్యేక అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడివోలు, ఆర్‌డ బ్ల్యూఎస్, గ్రిడ్ అధికారులు, పంచాయితి కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి...!

**-గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి .. కరెంటు లో ఓల్టేజ్ రానివ్వద్దు**
**-లోతట్టు గ్రామాలపై అధికారులు దృష్టి పెట్టి చూడండి**
**-ప్రస్తుత వేసవిలో వడదెబ్బకు గురికాకుండా అవగాహన చేయండి**
**-ఒంటి పూట బడుల నిర్వహణపై ఆలోచన పెట్టండి**
**-ప్రతి గ్రామంలో ఉపాధి పనులను కల్పించండి**
**-ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

*మేడారం, ప్రభాతవార్త :*

ఏజెన్సీ గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ఆయా శాఖల అధికారులు దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. ప్రారంభంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 9 శాఖల అధికారులతో అవగాహన సదస్సును నిర్వహించారు. ముఖ్యంగా త్రాగునీరు, విద్యుత్ సరఫరా ఉపాధి పనులు, చెరువులలో నీరు ఇంకిపోకుండా తగు జాగ్రత్తలు, ఒంటి పూట బడులపై శ్రద్ధ వహించాలన్నారు. శాఖల వారీగా సమస్యలను తెలపాలని అధికారులను, పంచాయతీ కార్యదర్శులను అడిగారు. మారుమూల ప్రాం తాలైన లింగాల, ఒడ్డుగూడెం, మేడారం, బయ్యక్కపేట, రంగాపురం, కాటాపురం, తాడ్వాయి గ్రామాలలో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ కూడా నీటి సమస్య లేదని, చిన్న చిన్నగా ఉంటే మరమ్మత్తులు చేయిం చినట్లు తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నవీన్ సమస్య తెలపమని కలెక్టర్ ఆదేశించగా .. ఒడ్డుగూడెం, లింగాల గ్రామాలలో గత ఏడాది త్రాగు నీటి సమస్య ఉండగా .. పైపులు మరమ్మత్తులు చేయించామని కార్య దర్శి ప్రశాంత్ సమాధానం ఇచ్చారు. దీంతో కలెక్టర్ ఇలా త్రిపాఠి అదనపు కలెక్టర్ శ్రీజ, మరో కలెక్టర్ గోపాల్, సంతృప్తి వ్యక్తం చేశారు.

**-అటవీ గ్రామాల్లో కలెక్టర్ పర్యటన**

మండల పరిధిలోని లింగాల, ఒడ్డుగూడెం గ్రామాల్లో కలెక్టర్‌లు పర్యటించారు. ప్రస్తుత వేసవి సీజన్‌లో సమస్యలు నెలకొనగా ప్రజలు ఇబ్బందులు పడవద్దని ఆయా శాఖల అధికారులను వెంట తీసుకుని అటవీ గ్రామాలను సందర్శించారు. అదేవిధంగా




టీజీఎస్‌లో చెరువుల పూడిక పనులు పొల్లాల్లో కాలువల మరమ్మత్తులు చేపట్టి పనులు కల్పించాలన్నారు.

**-అంగన్‌వాడీ కేంద్రాలను అభివృద్ధి చేయండి**

తాడ్వాయిలోని అంగన్‌వాడీ ప్రాజెక్టు కార్యాలయాన్ని కలెక్టర్‌లు సందర్శించారు. ఈ క్రమంలో పోషణ వారోత్సవాల్లో భాగంగా అవగాహన సదస్సును నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని అంగన్‌వాడీలకు, స్థానిక మహిళలకు కలెక్టర్‌లు అవగాహన కల్పించారు. గ్రామాల్లోని సెంటర్‌లను సక్రమంగా నిర్వహించాలని, పౌష్టికాహారాన్ని అందించాలని, తద్వారానే పిల్లలు అంగన్‌వాడీ కేంద్రాలకు అలవాటు పడతారని అన్నారు. సూపర్‌వైజర్‌లు తగు శ్రద్ధ వహించాలని సూచించారు. కలెక్టర్ వెంట డీఎం అండ్ హెచ్‌వో అలెం అప్పయ్య, తహసిల్దార్ తోట రవీందర్, ఎంఐడీఈ సదయ్య, మండలం పరిధిలోని లింగాల, బంధాల గ్రామ కార్యదర్శులు ప్రశాంత్, రమేష్‌నాయక్, ఆర్‌డబ్ల్యూఎస్‌ఏఈ నవీన్, మిషన్ భగీరథ ఏఈ, మండల స్పెషల్ ఆఫీసర్‌లు వేగ కేశవరావు, ఎంపీడీవో తాడ్వాయి, మెడికల్ ఆఫీసర్, రణధీర్, కొడిశెల మెడికల్ ఆఫీసర్ ఏఎన్‌ఎంలు, సూపర్‌వైజర్, ఈజీఎస్ ఏపీవో అనిల్, పీఏ రాజ్‌కుమార్, పంచాయతీరాజ్ శాఖ అధి కారులు, అగ్రికల్చర్ ఏఈ జైసింగ్, ట్రాన్స్ కో ఏఈ వేణుకుమార్, తదితరులు ఉన్నారు.

# విరగబూసిన మోదుగ చెట్టు

*ప్రభాతవార్త-పరకాల:*



మోదుగు పువ్వులు పరమశివునికి అత్యంత ఇష్టం అందుకే శివాలయాలలో పూజలు చేసే క్రమంలో పూజారులు మోదుగు పువ్వులను శివునికి సమర్పిస్తుంటారు. అంతేకాకుండా మోదుగు పువ్వులలో వచ్చే కొద్ది పాటి నీటి బిందువులను సహితం శివునికి ప్రీతి పాత్రంగా భావిస్తారు. మోదుగు పువ్వులకు హోలి పండుగకు విడదీయ రాని సంబంధం ఉంది. కొన్నేళ్ల క్రితం హోలి పండుగ వస్తుందంటే వారం రోజుల ముందుగానే పిల్లలు యువకులు మోదుగు పువ్వులను తీసుకువచ్చి నీటిలో నానబెట్టి అనంతరం ఉడకబెట్టి వచ్చిన రంగుతో సీసాలలో డబ్బాలలో నింపుకుని రంగుల హోలి ఆడేవారు. హోలి పండుగలో రసాయన రంగుల కన్న మోదుగ పువ్వు రంగులు ఎలాంటి హాని కలిగించవు. ఇప్పటికి కొన్ని గ్రామీణ ప్రాంతాలలో మోదుగు పువ్వును ఎండబెట్టి రంగుగా మార్చే దృష్యాలు కనిపిస్తున్నాయి.

# పిహెచ్‌సిలను సందర్శించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ

*గూడూరు, మార్చి 22, ప్రభాతవార్త*



మండలంలోని అయోధ్యాపురం, తీగలవేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను శుక్రవారం డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ అంబరీష సంద ర్శించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు యమున, రాంబాబు వారి సిబ్బందితో పిహెచ్‌సిల పరిధిల్లో అమలు చేస్తున్న జాతీయ వైద్య కార్యక్ర మాలపై సమీక్షించారు. ప్రభుత్వ పరంగా జారీ చేసిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఆసుపత్రుల్లో నిర్వహిస్తున్న రికా ర్డులను పరిశీలించారు. వేసవి కాలంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామాలలో వివరించాలన్నారు. అదేవిధంగా గూడూరు, మచ్చర్ల గ్రామాల లోని సబ్‌సెంటర్లను కూడా డిప్యూటీ డిఎంహెచ్ఓ సందర్శించి రికార్డులు పరిశీలించారు. సబ్‌సెంటర్లలో నిర్ధేశిత రికార్డులను అన్నింటిని నిర్వహించాలని ఆదేశించారు. ఆయన వెంట జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ విజయ్‌కుమార్, ఎస్‌యుఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఇద్దరు కానిస్టేబుళ్ల సస్పెన్షన్

*కేసముద్రం, మార్చి 22, ప్రభాతవార్త*

కేసముద్రం పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ సస్పెండ్ చేసారు. కొద్దిరోజుల క్రితం ఈ కానిస్టేబుళ్లు మండలంలో చట్ట వ్యతిరేకంగా వ్యవహరించినట్లు వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపి వారిపై ఈ చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీసు శాఖలో పని చేస్తూ ఇలాంటి చర్యలకు పాల్పడడం దురదృష్టకరమన్నారు. చట్టం పరిధిలో అందరు సమానమేనన్నారు. పోలీసులైనా, ప్రజలైనా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని ఇష్టం వచ్చినట్లుగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. కానిస్టేబుళ్ల వ్యవహరించిన తీరుపై సామాజిక మాధ్యమాల్లో అలజడి సృష్టించవద్దని, ప్రజల కోసమే పోలీస్‌శాఖ నిరంతరం పని చేస్తున్నదని ఎస్పీ తెలిపారు.

# వైద్య సేవలను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

**-డీఎంఅండ్‌హెచ్‌వో డా.వెంకటరమణ**

*చెన్నారావుపేట, మార్చి 22, ప్రభాతవార్త*

సకాలంలో అందించాల్సిన వైద్య సేవలను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.వెంకటరమణ అన్నారు. చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో రికార్డులు రిజిస్టర్లు పరిశీలించారు. అలాగే ఫార్మసి గదిలోని మందులు ఏమేరా నిల్వ ఉన్నాయో స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎంఅండ్‌హెచ్‌వో సిబ్బందికి పలు ఆదేశాలు జారి చేశారు. వైద్య ఆరోగ్య శాఖ ప్రవేశపెట్టిన అన్నిరకాల ఆరోగ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలన్నారు. సిబ్బంది అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. రోజువారి పనితీరు నివేదికలు ఆన్‌లైన్‌లో ఉంచాలన్నారు. ముఖ్యంగా మాత శిశుసంరక్షణ చర్యలు మెరుగు పడాల న్నారు. క్షేత్రస్థాయిలో నూతన గర్భిణీ స్త్రీలను గుర్తించి వెంటనే నమోదు చేసుకోవాలన్నారు. దీనిపై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. అంతేగాక వేసవి కాలం సమీపిస్తున్నందున ప్రజలకు వడదెబ్బపై అవగాహన కల్పించి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి సిబ్బంది ఉన్నారు.



# ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలపై అవగావన కలిగి ఉండాలి

**సజావుగా ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలి**

**ములుగు జిల్లా పరిపాలనాధికారి ఇలా త్రిపాఠి**



*ములుగు, మార్చి 22, ప్రభాతవార్త :*

ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని ములుగు జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి అన్నారు. జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో ములుగు నియోజకవర్గ ఈఆర్ఓ ఐటిడిఏ పీఓ చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, లతో కలిసి లోక్ సభ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18 న వస్తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు నామినేషన్ల స్వీకరణ, ఏప్రిల్ 26 వరకు స్క్రూటినీ, ఎప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ, మే 13 న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ ఉంటుందని ఆమె తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు లోకి వచ్చిం దని, ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై నేరుగా జిల్లా ఎన్నికల అధికారి కార్యా లయానికి ఫిర్యాదు చేయవచ్చునని, సీ విజిల్ యాప్ ద్వారా లైవ్ వీడియోలతో ఫిర్యాదు చేయవచ్చునని ఆమె పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు, నాయకులు సమావేశాలు నిర్వహించుకునేందుకు అనుమతి తీసుకోవాలని, సువిధా యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించుకోవడానికి వీలులేదని తెలిపారు. రాజకీయ సమావేశాలు ఆలయాలు, మజీదులు, చర్చిలు, ప్రార్థనా స్థలాలు, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో నిర్వహించవద్దని ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి తెలిపారు. 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఫిర్యాదులు స్వీకరించేందుకు జిల్లాలో 24 గంటలు పనిచేసే కంట్రోల్ రూం ఏర్పాటు చేస్తున్నామని, సీ విజిల్ ద్వారా నమోదైన ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు చేయాలని, ఓటర్ జాబితాలో ప్రతి ఒక్కరు చెక్ చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహసీల్దార్ విజయ భాస్కర్ పాల్గొన్నారు.

# ఫోక్సోకేసులో సీఐ అరెస్టు

*మొదటి పేజి తరువాయి :*

లైంగికదాడికి పాల్పడిన ఓ సీఐని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివరాలు.. హనుమకొండ కాకతీయ యూనివర్సిటీ(కేయూ) పోలీస్‌స్టేషన్‌లో 2022లో ఎస్సైగా సంపత్ విధులు నిర్వర్తించారు. ఈ సమయంలో పీఎస్ పరిధిలో ఓ మహిళతో ఆయనకు వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈ విషయమై అప్పట్లో సదురు మహిళ భర్త వరంగల్ సీపీకి ఫిర్యాదు చేశారు. దీంతో సంపత్‌పై బదిలీ వేటు పడింది. అతడిని హెడ్‌క్వార్టర్‌కు అటాచ్ చేశారు. అనంతరం సంపత్ సీఐగా పదోన్నతి పొందారు. ఖమ్మం జిల్లాలో కొంతకాలం పనిచేసిన ఆయన బదిలీపై భూపాలపల్లి జయశంకర్ జిల్లాకు వచ్చారు. ప్రస్తుతం భూపాలపల్లిలో సైబర్ క్రైమ్ విభాగంలో సీఐగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ క్రమంలో గతంలో తనకు పరిచయమైన సదురు మహిళతో వివాహేతర సంబంధం కొనసా గించడంతో పాటు ఆమె కూతు రుపై లైంగికదాడికి పాల్పడ్డారు. దీంతో సీఐ సంపత్‌పై సదురు మహిళ కేయూ పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో సీఐ సంపత్‌పై కేయూ పోలీ సులు లైంగికదాడి, ఫోక్సో కేసు నమోదు చేసి అదుపులోకి తీసు కున్నారు. శుక్రవారం రిమాండ్‌కు తరలించామని కేయూ పోలీసులు తెలిపారు.




# సడి చేయకుండా ఆగుతున్న గుప్పెడంత గుండె

**మన ఆరోగ్యం.. మనచేతుల్లోనే..**

*పోచమ్మ మైదాన్, మార్చి 22, ప్రభాతవార్త*

ఇటీవల గుండెపోటు మరణాలు ఎక్కువయ్యాయి. ఆడుతూ కొందరూ, వ్యాయామం చేస్తూ ఇంకొందరు నిద్రలోనే మరికొందరు చూస్తుండగానే ఉన్నచోటే కుప్పకూలుతున్నారు. వీరంతం 60 లేదా 80 ఏండ్లు దాటిన వారు కాదు. నిండా పాతికేళ్లు కూడా లేని యువకులు కూడా హార్టు ఎటాక్‌తో కన్ను మూస్తున్నారు. అప్పటి వరకు ఎంతో ఉత్సాహంగా కనిపించిన వారు కూడా ఉన్నపళంగా చిట్టిగుండె లబ్‌డబ్ అని సడి చేయక పిట్టల్లా రాలిపోతున్నారు. మారుతున్న కాలంతో పాటు మానవ జీవన విధానంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వయస్సులో చిన్న, పెద్ద అనే తేడా లేకుండా కాలంతో పాటు పోటీ పడుతూ ఉరుకుల, పరుగుల జీవితాన్ని గడుపుతున్నారు. ముఖ్యంగా తినే ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ, అన్ని విషయాల్లో వచ్చిన మార్పులతఓ వయస్సతో సంబంధం లేకుండా గుండెపోటు ఇంకా అనేక వ్యాధుల బారిన పడుతున్నారు. కరోనా వైరస్ వచ్చిన తర్వాత మరింతగా శారీరక మార్పులు చోటు చేసుకున్నాయని తెలుస్తోంది. గత కొంతకాలంగా పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా వ్యాధుల బారిన పడుతుండగా ఇందులో చాలా వరకు అర్థాంతరంగా గుండెపోటు బారిన పడుతున్నారు. ఆడుతూ, పాడుతూ, కార్ డ్రైవింగ్ చేస్తూ, విందు వినోదాల్లో పాల్గొంటూనే ఇలా అనేక రకాల సందర్భాల్లో యువతీ, యువకులు గుండెపోటుకు గురై మృత్యువాత పడుతున్నారు ఇటీవల కాలంలో గుండెపోటుతో 8వ తరగతి విద్యార్థిని మృతి చెందింది. జ్వరం రావడం మరుసటి రోజు బాత్‌రూంలో కుప్పకూలి పోవడంతో ఆస్పత్రికి తీసుకెళ్లగా తీవ్రమైన గుండెపోటు తో చనిపోయినట్లు డాక్టర్లు ప్రాథమిక విచారణలో వెల్లడించారు. ఇలా కొంతకాలంగా అనేక సందర్భాల్లో ఎన్నో చోట్ల కొంతమందికి రోడ్డు మీద హఠాత్తుగా గుండెపోటు రావడం అక్కడిక్కడే కుప్ప కూలిపోడం జరుగుతుంది. వయస్సుతో నిమిత్తం లేకుండా గుండెపోటు ఇంకా అనేక కొత్త వ్యాధులు రావడం వెనుక మన జీవన శైలి విధానం, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించకపోడం, చిన్న పిల్లల నుంచి పెద్దవారి వరకు మానసిక ఒత్తిడికి గురి కావడం జరుగుతోంది. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ ఉదయం నడకతో పాటు వ్యాయామం చేయడం, ఆహారపు అలవాట్లు మార్చుకోవడం, అనగా బయటి ఆహార పదార్థాలు, తినుబండారాలను కట్టడం చేయడం, ఇంట్లో తయారు చేసిన ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవడం, తాజా పండ్లు, ఆకు కూరలు, కూరగాయలు రోజు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవచ్చని వైద్యులు చెబుతున్న మాట.





# బల్దియా ఔట్‌సోర్సింగ్ డ్రైవర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

**-శుభాకాంక్షలు తెలిపిన బల్దియా కమిషనర్**

*వరంగల్ కార్పోరేషన్, మార్చి 22 ప్రభాతవార్త :*

బల్దియా ఔట్‌సోర్సింగ్ డ్రైవర్స్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికలు శుక్రవారం ప్రధాన కార్యాలయ ఆవరణలో జరిగాయి. ఎన్నిక కార్యక్రమం ముఖ్య అతిథిగా ఓఎస్‌జేఏసీ అధ్యక్షులు పుల్ల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సంఘం అధ్యక్షులుగా మేకల దేవేందర్‌ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా నాగుల శ్రీకాంత్,కోశాధికారిగా దొడ్డిపాటి రాజేందర్, ఉపాధ్యక్షులుగా కొతనతపల్లి కుమార్, కేతిరి పైడయ్య, కార్యదర్శిగా ఉసిల్ల ఆనందరావు, ప్రచార కార్యదర్శిగా వైనాల క్రాంతికుమార్, గుంజ రవి ఎన్నికయ్యారు. ఈసందర్భంగా కార్యవర్గ సభ్యులు, ఓఎస్‌జేఏసీ అధ్యక్షులు పుల్లరమేష్ వారిని తీసుకుని ప్రనధాన కార్యాలయంలో చాంబర్‌లో కమిషనర్ అశ్విని తానాజీ వాఖడేను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా వారికి కమిషనర్ శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాశం రవి,ఏకు సుధాకర్, ఐలయ్య, బైరబోయిన గట్టయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.






# హిందు, ముస్లింల సోదరభావానికి ప్రతీక ఇఫ్తార్ విందులు

**-ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి**

*ప్రభాతవార్త- సుబేదారి:*



రంజాన్ పవిత్ర మాసంలో ఇఫ్తార్ విందులు హిందూ, ముస్లింల మధ్య సోదరభావాన్ని పెంపొందిస్తాయని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండలోని మర్కజీ మసీదులో ముస్లీం సోదరుల ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 30 రోజుల పాటు ముస్లింలు కఠినమైన ఉపవాస దీక్ష చేపడుతారని, ఉపవాస దీక్ష ముగిసే సమయంలో ఇఫ్తార్ విందులు ఏర్పాటు అందులో మతాలకు అతీతంగా ఏర్పాటు చేయడం అభినంద నీయమని అన్నారు. రంజాన్ మాసాన్ని ముస్లింలందరు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులతో పాటు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాల పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

*నర్సంపేట, మార్చి 22, ప్రభాతవార్త*



నర్సంపేట జిల్లా ఆసుపత్రిలో వైద్య కళాశాలలో ఈ విద్యా సంవత్సరంతర గతులు ప్రారం భించుటకు చర్యలు తీసుకో వాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం నర్స ంపేటలో 250 పడకల జిల్లా ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించి,మిగిలి ఉన్న ఫర్నిచింగ్ పనులను త్వరితంగా పూర్తి చేసి ఈ విద్యా సంవత్సరంలో వైద్య కళాశాల తరగతులు ప్రారంభించాలన్నారు.ఈ సందర్భంగా వైద్య కళాశాలలో మౌలిక సదుపాయాల ఏర్పాట్ల గురించి అధికారులను అడిగి తెలుసుకుని పటిష్ట నిర్వహణకు కలెక్టర్ తగు సూచనలు చేశారు.కలెక్టర్ వెంట ఆర్డీవో కృష్ణవేణి, కళాశాల ప్రిన్సిపల్ కిషన్, టీఎస్ ఎంఐడిసి అసిస్టెంట్ డైరెక్టర్ రాజగోపాల్, తాసీల్ధార్ విశ్వప్రసాద పాల్గొన్నారు.

జనగామ వార్త



## కన్నుల పండువగా శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి కళ్యాణం

**చిల్పూర్, మార్చి22 ప్రభాతవార్త :**
చిల్పూర్ మండలకేంద్రంలో రెండో తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో అత్యంత వైభవోపేతంగా వేదమంత్రోచ్ఛారణలలు, తలంబ్రాలు, పట్టువస్త్రాలను స్వామివారి కళ్యాణంను కన్నుల పండువగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆలయ చైర్మన్ యాదవరెడ్డి, మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఆలయ పూజారులు కృష్ణమాచార్యులు, రంగమాచార్యులు, రమేష్, వీరన్న, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు.



## అంబుడ్స్‌మెన్ స్కీం ద్వారా వినియోగదారులకు అవగాహన




**జనగామ, మార్చి22 ప్రభాతవార్త :**
ఆర్‌బీఐ అంబుడ్స్‌మెన్ స్కీం 2021కార్యక్రమం ద్వారా వినియోగదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జనగామ పట్టణంలోని ఏకశిల ప్రైవేటు ఐటీఐ కళాశాలలో శుక్రవారం రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు అంబుడ్స్‌మెన్ స్కీం 2021 కార్యక్రమం ద్వారా కస్టమర్ అవేర్నెస్ ప్రోగ్రాంను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ చింతల రాజు తెలిపారు. ఈసందర్భంగా ఆర్‌బీఐ అంబుడ్స్‌మెన్ రాజేష్‌పవర్, ఎస్.లోకేష్, ఎల్‌డీఎం శ్రీధర్, అనిల్, నవీన్ లు బ్యాంక్‌లో అకౌంట్ ఏవిధంగా తీసుకోవాలని, ఏవిధంగా సెక్యూర్ చేసుకోవాలి, సమస్యలు ఏవిధంగా పరిష్కరించుకోవాలని, అదేవిధంగా ఫిర్యాదులు, ఫ్రాడ్స్, స్కాం, సైబర్‌క్రైం గురించి ఆర్‌బీఐ యొక్క ప్రాముఖ్యత, దాని ఉపయోగాల గురించి విద్యార్థులకు తెలియచేశారు. అలాగే వారు అడిగి సందేహాలకు సమాధానాలను వివరించారు. ఈసందర్భంగా ఏకశిల ప్రైవేట్ ఐటీఐ ప్రిన్సిపాల్ చింతల రాజు, విద్యార్థులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


## అధికారుల కాసుల కక్కుర్తికి యువరైతు బలి

### ఎమ్మార్వో కార్యాలయం ముందు శవంతో బంధువుల ధర్నా

### ఎమ్మార్వో హామీతో ధర్నా విరమణ



**బచ్చన్నపేట, మార్చి22 ప్రభాతవార్త :**
రెవెన్యూ అధికారుల కాసుల కక్కుర్తికి యువరైతు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని వడమటికేశ్వాపూర్ గ్రామంలో జరిగింది. మృతుడి భార్య శ్యామల, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో ఉన్న భూమిలో గత 30ఏళ్లకాలం నుంచి వ్యవసాయం చేస్తున్నామని, ఈ క్రమంలో ఈ భూమిని రెవెన్యూ రికార్డులు తన భర్త కొమ్మూట రఘుపతి పేరున ఎక్కించేందుకోసం సర్వేయర్ రవీందర్, సీనియర్ అసిస్టెంట్ సుమన్‌లు డబ్బులు ఖర్చు అవుతాయని ఆరులక్షలు అడగగా నాలుగున్నర లక్షలు తీసుకోవడం జరిగిందని ఆరోపించారు. ఈ విషయంపై పలుమార్లు తహసీల్ కార్యాలయం చుట్టు తిరిగినా తన భర్తను పట్టించుకోకపోవడంతో అధికారులను నిలదీయగా మీపేర భూమి ఎక్కలేదని తెలిపారని, కాగా, తాము ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరడంతో నీవు డబ్బులు ఇచ్చినట్లు ఏమైనా ఆధారాలు ఉన్నాయని తన భర్తను బెదిరించడంతో మనస్థాపానికి గురైన తన భర్త రఘుపతి శుక్రవారం ఉదయం వ్యవసాయ బావివద్ద ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని అన్నారు. తన భర్త చావుకు కారణమైన సీనియర్ అసిస్టెంట్ సుమన్, సర్వేయర్‌రవీందర్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని డిమాండ్‌చేశారు. బాధితులకు మద్దతుగా సీపీఎం పార్టీ మండల ఇన్‌చార్జి చుంచు విజేందర్, బెల్లంకొండ వెంకటేష్ ధర్నాలో పాల్గొని మృతుడి కుటుంబానికి ఎక్స్‌గ్రేషియాతోపాటు ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వలని డిమాండ్ చేశారు.



**-ఎమ్మార్వో హామీతో విరమించిన ధర్నా..:**
తన భర్త చావుకు కారణమైన వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని మృతదేహంతో ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నాకు దిగిన మృతుడి బంధువులను స్థానిక ఎమ్మార్వో విశాలాక్షి మృతుడి కుటుంబానికి తగిన న్యాయం చేయడంతోపాటు తగిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియచేయడంతో శాంతించారు. ఎస్ఐ సతీష్ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటుచేశారు.

## ఆలయ మాజీ చైర్మన్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**చిల్పూర్, మార్చి22 ప్రభాతవార్త :**
చిల్పూర్ మండలం శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి శాశ్వత ఆలయ ధాత మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు వ్యవసాయ క్షేత్రంలో జరిగిన జన్మదిన వేడకలకు నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై శ్రీధర్‌రావును శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు భూక్య రమేష్, మామిడాల లింగారెడ్డి, జంగం యాదగిరి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే ఘనవిజయం

### రాజీవ్‌గాంధీ పంచాయతీసంఘటన్ రాష్ట్రచైర్మన్ రాచమల్ల సిద్దేశ్వర్

**జనగామ టౌన్, మార్చి22 ప్రభాతవార్త :**
పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే ఘనవిజయం అని రాజీవ్‌గాంధీ పంచాయతీసంఘటన్ రాష్ట్రచైర్మన్ రాచమల్ల సిద్దేశ్వర్ అన్నారు. జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో సిద్దేశ్వర్ ఆధ్వర్యంలో శుక్రవారం పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపుకోసం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం బీఆర్ఎస్ దుర్మార్గమైన పరిపాలనకు ప్రజలు చరమగీతం పాడారని, రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం ఒక్కటే రాష్ట్ర బడ్జెట్‌లో మింగేసిందని, ఏడునుంచి ఎనిమిది లక్షల కోట్ల అప్పుచేసిందన్నారు. గత ప్రభుత్వం పాలనలో గ్రామపంచాయతీలకు రావాల్సిన నిధులను గతపాలకులు రాకుండా ఆలస్యం చేశారని, తద్వారా కొంతమంది సర్పంచ్‌లు వారి ఆస్తులు అమ్ముకోవడం, పుస్తెలు తాకట్టుపెట్టే పరిస్థితి ఏర్పడిందని, జీపీలకు రావాల్సిన అన్ని నిధులు విడుదల చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ గెలుపుకోసం పార్టీ నాయకులతో, కార్యకర్తలతో ఉత్సాహాన్ని నింపడానికి సమావేశాలు నిర్వహిస్తున్నామని, పార్టీ ఇచ్చిన అన్ని గ్యారంటీలను వివరిస్తూ ప్రజల్లోకి దూసుకపోతామన్నారు. రానున్న 10, 15రోజుల్లో జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన జిల్లాలోకూడా మహిళా సదస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ గెలుపుకోసం కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు విజయమనోహార్, బుట్టెడ్డి రాజిరెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, పార్టీ సీనియర్‌నాయకులు సర్వల నర్సింగరాజు, యూత్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి, వంగాల మల్లారెడ్డి, మహేందర్, సిద్దిరాములు, కరుణాకర్‌రెడ్డి, నర్సింగరావు, ఆయా మండలాల పార్టీ ఇన్‌చార్జులు, మండల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.




## డాక్టరేట్ పొందిన బ్రహ్మచారికి ఘన సన్మానం

**బచ్చన్నపేట, మార్చి22 ప్రభాతవార్త :**
మండలకేంద్రానికి చెందిన రిటైర్డు ఉపాధ్యాయులు ఉప్పలోజు బ్రహ్మచారికి తెలుగు లిటరేచర్‌లో గౌరవ డాక్టరేట్ పొందిన సందర్భంగా మండలకాంగ్రెస్‌పార్టీ నాయకులు ఆయనను శుక్రవారం గౌరవంగా శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మహాత్మాచారి, ఎంపీటీసీ నల్లగోని పుష్ప బాలకిషన్, కవ్వంరాజు, కిష్టయ్య, వెంకటేశం, సిద్దులు, శ్రీనివాస్, యూసుఫ్ పాల్గొన్నారు.



## 174సర్వేనంబర్ భూమిని కబ్జాచేసిన వారిపై కేసులు నమోదుచేయాలి

**బచ్చన్నపేట, మార్చి22 ప్రభాతవార్త :**
మండలంలోని చిన్నరాంచర్ల గ్రామ శివారులో గల 174సర్వేనంబర్‌లో 8-16గుంటల భూమిని బీఆర్ఎస్ నాయకుడు, జడ్పీచైర్మన్ భర్త గిరబోయిన అంజయ్య కబ్జాచేసి రెవెన్యూ అధికారులను, తెలంగాణ హైకోర్టును తప్పుదోవ పట్టించి అట్టి భూమిపై స్టేటస్కో ఆర్డర్ తీసుకొచ్చి ఆ భూమిని కబ్జాచేసిన భూకబ్జాదారులపై కేసునమోదు చేసి అట్టి భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని అర్హులైన పేదలకు పంచాలని వ్యవసాయ కార్మికసంఘం అకిల భారత ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ అన్నారు. శుక్రవారం మండలంలోని 174సర్వేనంబర్‌లో సీపీఎం ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకున్న గుడిసెవాసులను పట్టి స్థలాన్ని వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర బృందం పరిశీలించారు. బి.వెంకట్ మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కపక్క కేసులు ఎత్తివేస్తామని చెబుతూ గుడిసెలు వేసుకున్న పేదలపైన సీపీఎం నాయకులపై అక్రమ కేసులు పెట్టడం జైలులోకి పంపడం తన కుటిలబుద్దికి నిదర్శనం అన్నారు. కార్మికసంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య మాట్లాడుతూ 174సర్వే నంబర్‌పై ఉన్న స్టేటస్కోను రద్దుచేస్తూ జిల్లా రెవెన్యూ కోర్టు ఇచ్చిన ఆర్డర్ కాపీని మండల తహసీల్దార్ జిల్లా కోర్టుకు అందించడంలో కాలయాపన చేయడం భూకబ్జాదారులకు పరోక్షంగా సపోర్టు చేయడం అన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను కాపాడి పేదలకు పంచాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వెంకటరాములు, జిల్లా కమిటీ సభ్యులు విజేందర్, బెల్లంకొండ వెంకటేష్, బాపురెడ్డి, నరసింహులు, రామగల్ల అశోక్, బోయినిశ్రీను, రాములు, రాజు, బాలరాజు, బుచ్చమ్మ, శోభ, పద్మ, లక్ష్మీసుజాత పాల్గొన్నారు.



# వైభవంగా లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ వేడుకలు



చెన్నారావుపేట, మార్చి 22, ప్రభాతవార్త

మండలంలోని కోనాపురం గ్రామంలో కొలువుదీరిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం గురువారం వైభవంగా నిర్వహించారు. ఇతర గ్రామాల ప్రజలు కూడా అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రజలందరు కళ్యాణం వీక్షించేలా మరియు కళ్యాణానికి విచ్చేసిన భక్తులందరికీ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కసివొజ్జల శివకృష్ణాచార్యులు, అయ్యగార్ల బృందం శంకరా శాస్త్రి, గురుబ్రహ్మాచార్య, నాగరాజు, రణధీర్, కౌశిక్, నితిన్, సాయిశర్మ, గ్రామ ఎంపీటీసీ గుండాల మహేందర్, మాజీ సర్పంచ్ వెల్దే సుజాత-సారంగం, మాజీ ఉప సర్పంచ్ మండల నరసింహారావులు, గ్రామస్తులు ఉప్పుల రఘుపతి, మండల అనిల్, గంధం నాగరాజు, ఎడ్ల నరేందర్ రెడ్డి, మల్లేశం, ఇసంపెల్లి రాజు, ఠాగూర్ సిద్దు, నూనె చిరంజీవి, కుల పెద్ద మనుషులు, మహిళా మండలి, నామాల రవి తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన పెండెం రామానంద్

నర్సంపేట, మార్చి 22, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణం సర్వాపురంలో ఎస్‌పిఎల్ సిసన్-2 ఆధ్వర్యంలో నర్సంపేట-చంద్రుగొండ గ్రామాల మధ్య శుక్రవారం జరుగుతున్న క్రికెట్ పోటీలకు టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించి టీం సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం క్రికెట్ టీం సభ్యులకు టీషర్ట్స్ టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అందించారు. క్రికెట్ పోటీలను ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్‌లను ,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పు అశోక్, పున్నం నరసింహారెడ్డి, ధోని చేరాలు, ఎర్రబెల్లి సందీప్, కొప్పు గాంధీ, ఈదుల రమేష్, ఎడ్ల రాజేష్ శాలువాతో సత్కరించారు. ఎస్‌పిఎల్ సిసన్-2 ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను ప్రారంభించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్ యువత చేతిలోనే ఉందని యువత సన్మార్గంలో నడవాలని కోరారు. చెడు వ్యసనాలకు బానిస కాకుండా యువత శారీరకంగా మానసికంగా దృడంగా ఉండడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, కోల చరణ్ రాజ్, బిట్ల మనోహర్, అప్పాల శ్రీకాంత్, నర్సంపేట పట్టన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కే షఫిక్, కొప్పు మహేష్, లాక్క విక్రమ్, పరికిరాల సాయి విక్రమ్, ఈదుల శీను, ఎడ్ల మధు, మైదం రాకేష్, మేడం కుమార్, పున్నం రాజు, సాకేత్, ప్రశాంత్, కుమార్, అనిల్, సాగర్, వరుణ్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరు నీటి ఆవశ్యకతను గుర్తించి నీటిని పొదుపుగా వాడుకోవాలి





నర్సంపేట, మార్చి 22,ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు నీటి ఆవశ్యకతను గుర్తించి నీటిని పొదుపుగా వాడుకోవాలని ప్రతిభ సంస్థ నిర్వాహకులు గిరగాని సుదర్శన్ గౌడ్ అన్నారు. శుక్రవారం నర్సంపేట పట్టణలోని ప్రతిభ సంస్థ మరియు స్వయంకృషి సంస్థల ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం,మార్చి 22 సందర్భంగా స్థానిక విజడమ్ పాఠశాలలో విద్యార్థులకు నీటి పొదుపు ఆవశ్యకత పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల కరెస్పాండంట్ జావీద్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిభ సంస్థ నిర్వాహకులు గిరగాని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ నీటి విలువను తెలుసుకోవడానికి,నీటిని వృధా చేయకుండా అవగాహన కల్పించడానికి ఈ రోజును కేటాయించారని తెలిపారు. ఐక్య రాజ్యసమితి 1993 నుండి ప్రతీ సంవత్సరం మార్చి 22ను ప్రపంచ నీటి దినోత్సవంగా గుర్తించాలని నిర్ణయించింది. అందుకే ప్రతి సంంవత్సరం మార్చి 22ను ప్రపంచ నీటి దినోత్సవంగా జరుపుకుంటారని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రతీ ఒక్కరు నీటి ఆవశ్యకతను గుర్తించి నీటిని పొదుపుగా వాడుకోవాలని తెలిపారు. స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకరన మాట్లాడుతూ నీరే ప్రాణధారమని ప్రతీ ఒక్కరు గుర్తించాలని నీటి వృదాని అరికట్టి నీటిని పొదుపు చేయాలని పిలుపునిచ్చారు. భూమి మీద ప్రతీ జీవరాశికి నీరు చాలా ముఖ్యం. అందువల్ల నీటి వనరులన పొదుపుగా ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులచే నీటి ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి

చెన్నారావుపేట, మార్చి 22, ప్రభాతవార్త

చెన్నారావుపేట మండలం శంకరం తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అజ్మీరా శ్రీను-సుజాత దంపతుల కుమార్తె స్వాతి-సుమన్‌ల వివాహ వేడుకకు హాజరైన శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి నూతన దంపతులను ఆశీర్వాదం అందించారు. వీరి వెంట జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు సిద్దేన రమేష్, తప్పేట రమేష్, తాజా మాజీ సర్పంచ్ భద్రు నాయక్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు అమీరొద్దిన్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రవణ్ కుమార్, సొసైటీ డైరెక్టర్ వీరా రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు హనుమ నాయక్, మాజీ సర్పంచ్ రాంచంద్రు నాయక్, పత్తి నాయక్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రవి నాయక్, బుద్దు నాయక్, స్వామి నాయక్, మొగులోజు దామోదర్, మురహరి శంకర్, జర్పుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి పట్టణ కమిటీ మోర్చా కమిటీల ఎన్నిక

నర్సంపేట, మార్చి 22, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలో పార్టీని విస్తృతపరిచేందుకు జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ ఆదేశానుసారం పట్టణ పార్టీ అధ్యక్షులు శీలం రాంబాబు ఆధ్వర్యంలో పట్టణ ఇంచార్జ్ గుడిపూడి రాధాకృష్ణ సమక్షంలో పట్టణ కమిటీ మరియు మోర్చా కమిటీలు ఎన్నికల చేయనైనది. పట్టణ ఉపాధ్యక్షులుగా మల్యాల సాంబమూర్తి, కందికొండ శ్రీనివాస్, మద్దెల శ్రీనివాస్, కందగట్ల నాగరాజు, వల్లాజీ నరేందర్, ఠాకూర్ శివ సింగ్, పట్టణ ప్రధాన కార్యదర్శులుగా కొంపెల్లి రాజేందర్, గూడూరు సందీప్, పట్టణ కార్యదర్శులుగా చేను నరేష్, సామల ప్రవీణ్, వరంగంటి రాజ్ కుమార్, గనే సోమయ్య, ప్రశాంత్, ఠాకూర్ విజయ్‌సింగ్, కోశాధికారిగా పొనుగోటి రవీంద్ర చారీ, బీజెవైఎం పట్టణ అధ్యక్షులుగా అచ్చ దయాకర్, బీజెవైఎం ఉపాధ్యక్షులుగా కోమండ్ల సప్తగిరి రెడ్డి, జుర్రు అనిల్, రాయపురపు దుర్గ, మాస్ శివ, బీజెవైఎం ప్రధాన కార్యదర్శులుగా కుసుమ భవాని శంకర్, యెషబోయిన సాయి, బీజెవైఎం కార్యదర్శిగా చిలువేరు అన్వేష్, కిసాన్ మోర్చా కందికొండ ప్రభాకర్, ఓబీసీ మోర్చా థౌటం నిశాంత్, ఎస్‌టి మోర్చా దుగ్యాల సమ్మయ్య, ఎస్‌సి మోర్చా చిలుక కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు, పట్టణ ఇంచార్జి గుడిపూడి రాధాకృష్ణ మాట్లాడుతూ మాపై నమ్మకంతో పట్టణ బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్‌కి, నియోజకవర్గ చేరికల కమిటీ కన్వీనర్ డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డికి, మరియు అసెంబ్లీ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహా రాములుకి, జిల్లా ఉపాధ్యక్షులు కంబంపాటి ప్రతాప్‌కి, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్‌కి, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచంద్రా రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.



## వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ కల్పించాలి

దుగ్గొండి, మార్చి 22, ప్రభాతవార్త

మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ వనమాల, ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్ అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముందుగా విద్యార్థులకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వేసవి కాలంలో కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. వేసవిలో బయటికి వెళ్లేముందు తలకు తలపాగ చుట్టుకొని వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శారద, సురేష్, విజయలక్ష్మి, సోమరాణి, ప్రభాకర్, సమత, కోటి, కిరణ్, రమేష్, బషిరోద్దిన్, లక్ష్మణ్, కృష్ణమూర్తి, సందీప్, సతీష్, కొమురెల్లి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



## ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు హర్షనీయం

నెక్కొండ, మార్చి 22, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి చిత్రపటానికి ముదిరాజ్ సంఘం నాయకులు పాలాభిషేకం చేశారు. నెక్కొండ మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆర్థిక అభివృద్ధి కొరకు ప్రత్యేక కార్పొరేషన్ ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డికి నెకొనంకడ ముదిరాజ్ సంఘం సభ్యులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల పెద్దమనిషి దుండి రవి, యాట ఉప్పలయ్య, చొప్పరి దూడయ్య, వాకిటి సమ్మయ్య, దుండి రాజు, ముద్రబోయిన శ్రీకాంత్, పెండ్యాల రాజశేఖర్, దుర్గాల అశోక్, దుండి నాగరాజు, మోటం కిట్టు, దుర్గాల హరీష్, ఐలయ్య, యాట యాకయ్య, దుండి అశోక్, చొప్పరి మధు, నరేష్, రాజ్‌కుమార్, సమ్మయ్య, బిక్షపతి, సోనబోయిన సంపత్, బాషబోయిన రమేష్, తోట రాజశేఖర్, దుండి అజయ్, తదితరులు, స్థానిక ముదిరాజ్ సంఘం ఆర్థిక అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.



# బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:
బీజేపీ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు బానోత్ శత్రు నాయక్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కమిటీలను ఏర్పాటు చేసి నియమాక పత్రాలను అందజేశారు. మండల ప్రధాన కార్యదర్శులుగా జక్కుల వెంకటేష్ యాదవ్, ఏదుముల ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా బినారపు కనకయ్య, మండల కార్యదర్శిగా ఆకుల శ్రీను, ఎస్టీ మోర్చా అధ్యక్షులుగా వాంకుడోతు రాము నాయక్, ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా బర్ల లచ్చయ్య, మైనార్టీ మోర్చా అధ్యక్షులుగా సయ్యద్ హైమద్‌లను నియమించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్, పడాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు కందుకూరి



చెలమయ్య, బీజేవైఎం జిల్లా కార్యదర్శి మేకల పాండు యాదవ్, గిరిజన మోర్చా జిల్లా కార్యదర్శి వాంకుడోత్ సాయి, బినారపు నర్సింలు, ఆకుల భాను, కందుకూరి వేణు, హీరేకర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ నీటిని వృధా చేయకూడదు

తుర్కపల్లి ప్రభాతవార్త:
ప్రతి ఒక్కరూ నీటిని వృధా చేయకూడదని షాలోమ్ ఆఫ్ ఓఫ్ ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకుడు చింతలచెరువు అశోక్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని పడాల ముత్యాల్ మెమోరియల్ పాఠశాలలో శుక్రవారం ప్రపంచ నీటి దినోత్సవం పురస్కరించుకొని షాలోమ్ ఆఫ్ ఓఫ్ ఫౌండేషన్ వారు నీటి వినియోగం దాని ప్రాముఖ్యత జల వనరుల పరిరక్షణ మీద విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ నీటిని ఏ విధంగా కాపాడుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో 70 శాతం నీరు కలుషితం అయిందని, సంవత్సరానికి 72 శాతం మంది పరిశుభ్రమైన నీటి వినియోగం లేక చనిపోతున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు నీటిని వృధా చేయకుండా పర్యావరణాన్ని కాపాడుతూ ఇంటి ముందు ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకొని మన జల వనరులను మనమే సంరక్షించుకోవాలని అన్నారు. పాఠశాల కరస్పాండెంట్స్ పడాల




శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థులందరికీ నీటి వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించినందుకు సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నీటి లభ్యత, ఉపయోగ కరపత్రాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జంగిటి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు నరసింహ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మోడీ పథకాలు గడప గడపకు వివరించాలి

**-బూర నర్సయ్య గౌడ్ గెలుపులో ప్రతి ఒక్కరూభాగస్వాములు కావాలి**

**-బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్**


రాజాపేట ప్రభాతవార్త:
కేంద్ర ప్రభుత్వ మోడీ పథకాలు గడపగడపకు వివరించాలని, వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపులో ప్రతి బీజేపీ కార్యకర్త, నాయకులు భాగస్వాములు కావాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్ అన్నారు. శుక్రవారం రాజాపేటలో భారతీయ జనతా పార్టీ రాజాపేట మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం బీజేపీ నూతన మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ.. రాబోయే సాధారణ ఎన్నికల్లో బీజేపీ పార్టీ భువనగిరి నియోజకవర్గంలో బూర నర్సయ్య గౌడ్ గెలుపుకు ప్రతిఒక్క కార్యకర్త సైనికునిగా పనిచేయాలని, అలాగే కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు గురించి గడపగడపకు వెళ్లి వివరించి బీజేపీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసే విధంగా ప్రచారం నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. ఈ



కార్యక్రమంలో సీనియర్ నాయకులు కానుగంటి శ్రీనివాసరెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి కుమ్మరి లక్ష్మణ్, గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు భూక్యా గణేష్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర్, నెమిల మాజీ సర్పంచ్ మమతా రమేష్, దాచేపల్లి శ్రీనివాసు, పాల సొసైటీ చైర్మన్ గాండ్ల నర్సింగరావు, మండల మహిళా అధ్యక్షురాలు బూర్గు రాణి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి బూర్గు శేఖర్ రెడ్డి, ఎర్రగోకుల వినోద్, రామకృష్ణ, రాజం నగేష్, రాజు శివ గణేష్, పెంట నాగరాజు, కోయ మధు, గుజ్జ రామచంద్రం, నవీన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.


## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం...

ఆలేరు ప్రభాతవార్త:
చిన్నారులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఆలేరు ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ ఉమారాణి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ 6వ వార్డు బహదూర్ పేటలో అంగన్వాడీ సెంటర్‌లో కేంద్రంలో నిర్వహించిన పోషణ పక్వాడ కార్యక్రమంలో ఆమె పాల్గొని, మాట్లాడుతూ.. చిరుధాన్యాలు, ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్నారు. చిరుధాన్యాలు, మిల్లెట్స్ పోషకాహారం ఆరోగ్యంపై చిన్నారులకు, గర్భిణీలకు అవగాహన కల్పించారు. అనంతరం అంగన్వాడీ టీచర్ అన్నపూర్ణ మాట్లాడుతూ.. శుక్రవారం ప్రపంచ జల దినోత్సవం పురస్కరించుకొని, ప్రతి ఒక్కరూ నీరును పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బాలమణి, ఆయా పుష్ప, తల్లులు గర్భిణీలు పాల్గొన్నారు.



## విరాళ సేకరణ కార్యక్రమం ప్రారంభం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:
కూరెళ్ల దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గుండా బాలాజీ ఆధ్వర్యంలో శుక్రవారం విరాళ సేకరణ కార్యక్రమం మొదలు పెట్టడం జరిగింది. గ్రామ నివాసి సాయి వెంకటేశ్వర మోడ్రన్ రైస్ మిల్ వ్యవస్థాపకులు ఇరుకుల శ్రీనివాస్ లావణ్య గుప్త దంపతులు, కుమారుడు నిఖిల్ సాయి రూ.3,16,000 విరాళం ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మోతె యాదిరెడ్డి, సలహాదారులు బాషబోయిన రాములు, కమిటీ సభ్యులు ఎరుకల స్వామి, భాషబోయిన సత్యనారాయణ, గుండ భద్రయ్య, సుధగని రమేష్, కందుల సంతోష్, కడెం నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## చనిపోయిన గొర్రెలకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలి

తిరుమలగిరి, మార్చి 22, (ప్రభాతవార్త):-
మండలంలోని వెలిశాల గ్రామంలో ఎల్లంల సమ్మయ్యకు చెందిన 35 గొర్రెలను వీధి కుక్కలు రాత్రి కొరికి చంపినాయని అతనికి ప్రభుత్వం నుండి నష్టపరిహారం ప్రభుత్వం నుండి చెల్లించాలని గొర్రెల, మేకల పెంపకం దారిలో సంఘం జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య కోరారు. అందజేశారు.

## బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా యేల్లంల శ్రీధర్ రెడ్డి

మోటకొండూర్ ప్రభాతవార్త:



మోటకొండూర్ భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా యెల్లంల శ్రీధర్ రెడ్డిని నియమిస్తూ శుక్రవారం బీజేపీ మండల అధ్యక్షులు తండ కృష్ణ గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. నాపై నమ్మకం ఉంచి నాకు బాధ్యత అప్పగించినందుకు మండల అధ్యక్షులకు అదేవిధంగా నాయకులకు ధన్యవాదాలు తెలుపుతూ అలాగే పార్టీ అప్పగించిన బాధ్యతలను తప్పకుండా పాటిస్తానని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, జోరుక ఎల్లేష్, నాయకులు పల్లా జితేందర్ రెడ్డి, గంగారపు నరేష్, దండు ఉపేందర్, తొడిగల సురేందర్ రెడ్డి, పాశం కృష్ణ రెడ్డి, సుల్తాన్, మహేందర్, మల్లం కృష్ణ, ఆలేటి నాగరాజు, భూమండ్ల సతీష్, శనిగారం ప్రదీప్, పూర్మ తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

## యుగ పురుషుడు శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలు

భువనగిరి రూరల్ ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా, కవయిత్రి మొల్ల మాంబ చౌరస్తాల వద్ద శుక్రవారం పట్టణ శాలివాహన సంఘం అధ్యక్షులు తాడూరు అంజయ్య ఆధ్వర్యంలో శ్రీ శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాలివాన చక్రవర్తి చిత్రపటానికి పూలామాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు తాడూరు చంద్రయ్య మాట్లాడుతూ.. యుగ పురుషుడు శ్రీ శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలు కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం సంతోషదాయకం అన్నారు. ప్రభుత్వం కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించాలని కుమ్మరి వృత్తిదారులకు 50 ఏళ్లకు పింఛన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. వృత్తిదారులకు రెండెకరాల భూమితో పాటు కరెంటుతో నడిచే పనిముట్లను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నగొరి కృష్ణ, సంఘం కార్యదర్శులు బాల శంకర్, మడికొండ కృష్ణ, కోశాధికారి, రాజ్‌కుమార్, తాడూరి బిక్షపతి, తాడూరు నరసింహ, కుమ్మర సంఘం మాజీ కార్యదర్శి తాడూరు మల్లేష్, నాయకులు బాల మల్లేష్, తాడూరి కృష్ణ, చిన్నగొరి నరసింహ, దొమ్మట అంజయ్య, వడిచెర్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన హెచ్‌ఎంకు పరామర్శ

రాజాపేట ప్రభాతవార్త:
ఇటీవల కారు ప్రమాదంలో గాయపడిన పుట్టగూడెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డిని శుక్రవారం రాజాపేట మండల శాఖ అధ్యక్షులు సంపతి సుబ్బరాజు, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు ముప్పారపు శ్రీనివాసరెడ్డి, బత్తిని పరమేష్, పాముకుంట పీఈటీ బి.రామ్ మోహన్‌లు పరామర్శించారు.



# శ్రీవేట వేంకటేశ్వరస్వామి ఆలయ హుండీలెక్కింపు

గార్ల, మార్చి22 ప్రభాతవార్త:

తిరుమల తిరుపతి శ్రీవేంకటేశ్వరస్వామి స్వయాన వేటమార్గాన వచ్చి మండల పరిధి మర్రిగూడెం గ్రామం సమీపాన వెలసిన భూదేవి, శ్రీదేవి సమేత వేట వేంకటేశ్వర స్వామి వారికి భక్తులు హుండీలో సమర్పించుకున్న కానుకలను శుక్రవారం ఆలయంలో దేవాలయ కార్యనిర్వహణ అధికారిణి నందనం కవిత, మరిపెడ దేవాలయ ఈఓ కలకోట. వేణుగోపాల్ పర్యవేక్షణలో సిబ్బంది ఆలయ హుండీలను లెక్కించారు. ఈసందర్భంగా ఆలయ కార్యనిర్వహణ అధికారిణి నందన ం కవిత మాట్లాడుతు భక్తులు హుండిలో స్వామివారికి సమర్పించున్న కానుకలు మొత్తం 79,866 రూపాయలు ఆదాయంగా వచ్చినట్లు తెలిపారు. ఈహుండీ పైకమును దేవస్థానం ఖాతాలో జమచేయడం జరుగుతుందని పెర్కోన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ బాణోత్ అమర్ చంద్, ఆలయ ప్రధానకార్యదర్శి మాళోత్ రమేష్(గిరి), మల్లం నరేందర్, ఆలయ అర్చకులు



రామాయణం రాము, గ్రామపెద్దలు భూక్య రాములు, రమేష్‌బాబు, శ్రీవెంకటేశ్వర స్వామి సేవాసమితి, ఆలయ సిబ్బంది, తదితరులున్నారు.

మహబూబాబాద్ వార్త



# అక్రమంగా ఇసుక రవాణ ట్రాక్టర్లు పట్టివేత

గార్ల, మార్చి22 ప్రభాతవార్త:



ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్న సంఘటన మండలంలో శుక్రవారం జరిగింది. ఎస్సై ఎన్. జీనత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పోలీస్ సిబ్బందితో స్థానికంగా పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఇసుక ట్రాక్టర్లు తారాసపడటంతో ఆపి విచారించగా ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తోడి అక్రంగా రవాణా చేస్తున్నట్లు రుజువైందని తెలిపారు. ఇసుకట్రాక్టర్‌లను సీజ్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడం, సదరు వ్యక్తులు సలీం, వీరయ్య,లపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మండలంలో ఎక్కడైన ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను అక్రమ రవాణాకు పాల్పిడితే చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోబడుతాయని ఎస్సై హెచ్చరించారు.

# మతోన్మాద విధానానికి వ్యతిరేకంగా పోరాడాలి

మహబూబాబాద్ నెహ్రూ సెంటర్,మార్చి22,ప్రభాతవార్త



నేటి యువత మతోన్మాదాన్ని, సామ్రాజ్యవాద దోపిడిని వ్యతిరేకిస్తూ ఉద్యమించాలని పివైఎల్ జిల్లా అధ్యక్షుడు సామ పాపయ్య పిలుపునిచ్చారు. ఈ 23నుండి 30వరకు నిర్వహించే భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల వర్ధంతి సభలకు సంబందించిన గోడపత్రికను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వారితో పోరాడి ఉరితాడును చిరునవ్వుతో ముద్దాడి వీరమరణం పొందారన్నారు. వారి ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. వారి వర్ధంతి సభలను గ్రామగ్రామాన జరుపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు తెలబోయిన కృష్ణ, గువ్వ శ్రీను, జంపాల ఉపేందర్, నాగరాజు, బాలాజీ, సాయి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్లయ్యనాయక్‌ను సన్మానించిన నాయకులు

మహబూబాబాద్,మార్చి22,ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ ఆదివాసి సెల్ జాతీయ వైస్‌చైర్మన్ డాక్టర్ తేజావత్ బెల్లయ్యనాయక్ తెలంగాణ రాష్ట్ర గిరిజన అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా శుక్రవారం మోకుదెబ్బ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ముంజాల రాజేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లోని వారి స్వగృహంలో ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బెల్లయ్యనాయక్‌ను గిరిజన కార్పోరేషన్ చైర్మన్‌గా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్యల శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి బుడిగే భద్రసేనగౌడ్, గడ్డం సమ్మయ్యగౌడ్, ముంజాల సంజీవ్‌గౌడ్, లింగాల వీరభద్రంగౌడ్, గిరగాని రమేష్, భర్తపురపు రమేష్‌గౌడ్‌లు పాల్గొన్నారు.



# పోషణ పక్వాడాతో పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం

మరిపెడ,మార్చి22,ప్రభాతవార్త



పోషణలోపతంతో బాధపడుతున్న పిల్లలకు పోషణ ఆహారం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అందుకే పోషణ పక్వాడ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని సూపర్‌వైజర్ వి.రాజ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి కేంద్రంలోని బక్కరూప్లాతండా అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన పోషణపక్వాడ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్క గర్భిణీ, బాలింత తప్పనిసరిగా పోషక విలువలు కలిగిన ఆహారం కొర్రలు, ఊదలు, అరికెలు, జొన్నలు, సజ్జలు, రాగులు, కుసుమలు తదితర పోషకాలు ఉన్న ఆహారాన్ని మాత్రమే తీసుకొని ఆరోగ్యవంతులుగా జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఇరాని, సునిత, రాధ, జయమ్మ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేటలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం

రాజాపేట ప్రభాతవార్త:

జిల్లా మహిళా శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యకలాపాలు భాగంగా బేటి జన్మోత్సవం సందర్భాన్ని ఉద్దేశించి జిల్లా మహిళా సాధికారత బృందం ఆడపిల్లలకు జన్మనిచ్చిన తల్లిని సత్కరించడం ద్వారా బాలింతలకు పుట్టిన ఆడబిడ్డలకు చీరలు, ఫ్రాకులు పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం రాజాపేట మండలం నెమిల అంగన్వాడీ కేంద్రం-1లో జరిగింది. దీనిలో పోషన్ పక్వాడ మాసం కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజాపేట సెక్టార్ సూపర్వైజర్ రమణకుమారి, జిల్లా మహిళా సాధికారత కేంద్రం హర్ష, నికిత, మనీషా, సుమలత, అంగన్వాడీ టీచర్ పద్మ, ఆడబిడ్డ తల్లి, పాప, అమ్మ, అత్తగారు పాల్గొన్నారు. చల్లూరు, నర్సాపురం గ్రామాల్లో పోషన్ పక్వాడ సమావేశాలు నిర్వహించి పోషకాహారంపై తల్లులకు అంగన్వాడీ టీచర్లు బాలమని, మంజుల, పెంటమ్మ అవగాహన కల్పించారు. అంగన్వాడీ టీచర్ పద్మతో పాటు శోభ రాణి విజయలక్ష్మి తల్లులు కిషోర్ బాలికలు పాల్గొన్నారు.



# శ్రీవారి బ్రహ్మోత్సవ ఉత్సవాలు

మహబూబాబాద్,మార్చి22,ప్రభాతవార్త



మున్సిపాలిటి పరిధిలోని అనంతాద్రి ఆలయంలో 19వ వార్షిక శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం సౌమిత్రి హేమంత్ ఆచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో భాగంగా ఉదయం 9గంటలకు అగ్నిప్రతిష్ట, యాగశాల ప్రవేశం చేశారు. వైనతేయఇష్టి, నిత్యపూర్ణాహుతి, గరుడ ప్రసాదం, నివేదన బలిహరణ, వేదవిన్నపం నిర్వహించారు. సాయంత్రం 6గంటలకు శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్రపారాయణం, చతుస్థానార్చన, నిత్యహవనం, నిత్య పూర్ణాహుతి చేశారు. దేవతాహ్వానం, భేరితాడనం, నివేదన, బలిహారన వేదవిన్నపం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టి నూకల రామచంద్రారెడ్డిదంపతులు, నాయిని ప్రభాకర్‌రెడ్డి దంపతులు, ఆలయ ప్రధానార్చకులు గోడవర్తి చక్రధరాచార్యులు, శ్రావణ్ కుమారాచార్యులు, విజయ్‌కుమారాచార్యులు, రుత్విక్, భక్తులు పాల్గొన్నారు.

# జల వనరులను సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం,22మార్చి,ప్రభాతవార్త:

మానవాళి మనుగడకు శుద్ధమైన జలాలు అవసరమని వాటిని సంరక్షించుకునేందుకు జల వనరులను కలుషితం చేయవద్దని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఫరీదాబేగం అన్నారు.పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని మీట్యాతండాలోని అంగన్వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆమె ప్రపంచ జల దినోత్సవ ఆవశ్యకతపై మాట్లాడుతూ పంటలకు ,మనుషులకు,పశువులకు సాగు,తాగు నీరందించే చెరువులు,కుంటలు,చిన్ననీటి వనరులలో ఆహార వ్యర్థ్యాలను ,ప్లాస్టిక్ కవర్లు,ఇతర వ్యర్థ్యాలను వేయవద్దన్నారు.భూగర్భ జలాల ద్వారా జల సంరక్షణకు ఇంకుడు గుంతలను వినియోగించుకోవాలని అన్నారు. అదేవిదంగా ఆహాక కల్తీని అరికట్టేందుకు అవగాహన కలిగి ఉండటంతోపాటు చిరుధాన్యాల వినియోగానిన పెంచాలన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వాతి,అంగన్వాడీ టీచర్లు మంజుల,లక్ష్మి,సు నీత,భద్ర,వి జయలక్ష్మి,అంగన్వాడీ సహాయకులు, తల్లులు,కిషోర బాలికలు,త దితరులు ఉన్నారు.

# ఆసాంఘీక భావవ్యక్తీకరణను నియంత్రించాలి



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

గొంతులేని సామాన్యుల భావ వ్యక్తీకరణకు సోషల్ మీడియా వేదిక ఎంతో దోహదపడుతుందని, అయితే కొందరు అదే అదునుగా భావిస్తూ హద్దు అదుపు లేకుండా స్వేచ్ఛ పేరిట ఉచ్ఛరించడానికి వీలుకాని భాషనిఉపయోగిస్తున్నారని ఇలాంటి వాటిని కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఫిల్మ్‌నగర్‌లోని ఫిల్మ్ ఛాంబర్‌లో, టియూడబ్ల్యూజే అనుబంధ సంస్థ అయిన ఫిల్మ్ క్రిటిక్స్ (సీనియర్ బిట్ జర్నలిస్టుల) అసోసియేషన్ నిర్వహించిన ఆత్మీయ సత్కార కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. నీతి, నిజాయితీ, నిర్భితితో పనిచేస్తూ, ప్రజల గొంతుకగా నిలబడే మీడియా సంస్థలకు జర్నలిస్టులకు తాత్కాలికంగా కష్టాలు ఎదురైనా భవిష్యత్తులో ఖచ్చితంగా మంచి రోజులే ఉంటాయని శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. మీడియాను తమ చేతుల్లోకి తీసుకుంటున్న బడా వ్యాపార, వాణిజ్యవేత్తలు, వృత్తి ధర్మాన్ని విస్మరిస్తూ, ఇష్టానుసారంగా వ్యవహరించడం సహించరానిదన్నారు. దాదాపు ఆరు దశబ్దాల నుండి పనిచేస్తున్న ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్‌కు నాటి నుండి నేటి వరకు తాము సంపూర్ణ సహకారాన్ని అందిస్తున్నట్లు శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. నాడు దేశోద్ధారక భవన నిర్మాణానికి ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ అందించిన సహకారం చిరస్మీరణీయమన్నారు. కాగా రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారకూలంగా ఉన్నారని, ఎన్నికల నోటిఫికేషన్ ముగిసిన వెంటనే సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో తాను సమావేశమై దశల వారిగా వీలైనంత తొందరలో వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన హామి ఇచ్చారు. ఈ సమావేశంలో తెలుగు డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వీర శంకర్, ప్రొడ్యూసర్స్ కౌన్సిలర్, ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు కే.సత్యనారాయణ, వయోధిక జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు లక్ష్మణ్‌రావు, ఫిల్బ్ క్రిటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సురేష్, లక్ష్మీనారాయణ, సహాయ కర్యదర్శి అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు వార్త

## ఏఐటీయుసి ఆద్వర్యంలో శిక్షణ తరగతులు

భూపాలపల్లి, మార్చి22, ప్రభాతవార్త

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసి) భూపాలపల్లి బ్రాంచీ కమిటీ ఆద్వర్యంలో నాయకులకు ఒక రోజు శిక్షణ తరగతులు నిర్వహించటం జరుగుతుందని బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ తెలిపారు. ఈనెల 31న బ్రాంచీ కమిటీ ఆద్వర్యంలో పుల్ టైం ట్రేడ్ యూనియన్ తరగతులు నిర్వహించటం జరుగుతుందని, వివిధ హోదాల్లో పనిచేస్తున్న బ్రాంచీ కమిటీ, ఫిట్ కమిటీ, ఇతర కమిటీ సభ్యులు సుమారు 120 మందికి శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. ఒక రోజు శిక్షణ తరగతులకు సకాలంలో హాజరు కావాలని కోరారు.

# మతోన్మాద బిజెపి కేంద్ర ప్రభుత్వాన్ని ఓడించండి

## -సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి




ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

కార్మికుల హక్కుల పరిరక్షణకు పోరాడండి మతోన్మాద బిజెపి కేంద్ర ప్రభుత్వాన్ని ఓడించాలని సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. ఏఐటియుసి హనుమకొండ జిల్లా కమిటీ అధ్యక్షులు వేల్పుల సారంగపాణి అధ్యక్షతన బాలసముద్రం హనుమకొండలోని కార్యాలయంలో కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని అదేవిధంగా మతోన్మాద రాజకీయాలు చేస్తూ ఐక్యంగా ఉన్న కార్మిక వర్గాన్ని విచ్చిన్నం చేసే కుట్ర చేస్తుందని ఈ దేశంలోని ప్రభుత్వ సంస్థలన్ని ప్రైవేటు వ్యక్తులకు ద్వారా చేస్తూ పెట్టుబడిదారులకు సామ్రాజ్యవాదులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని అదేవిధంగా రాష్ట్రాల్లో ఉన్న హక్కులన్నీ హరిస్తూ రాష్ట్రాలకు రావలసిన వాటాలన్నీ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కుల 44 కోడ్‌లను నాలుగు కోడ్‌లుగా విభజన చేసి కార్మిక హక్కులు అడగకుండా వారి శ్రమదోపిడి చేసుకునే విధంగా యాజమానులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని భారత రాజ్యాంగాన్ని మార్చి మనుధర్మ రాజ్యాంగాన్ని తీసుకురావాలని ఆరాటపడుతున్నారని అందుకోసమే కార్మిక వర్గం ఈ సారి ఎన్నికలలో బిజెపిని అధికారలోకి రాకుండా కార్మిక వర్గం పనిచేయాలని వారు అన్నారు. ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రాజుగౌడ్, ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి, వర్కింగ్ ప్రెసిడెంట్ ధర్మల రాంమూర్తి, గుంటి రాజేందర్, అంకార్ అశోక్, కర్రే లక్ష్మణ్, బత్తిని సదానందం, ఆదరి రమేష్, ఇల్లందుల రాములు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంను కలసిన కార్పోరేషన్ చైర్మన్

భూపాలపల్లి, మార్చి22, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ చైర్మన్‌గా నియాయకం అయిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా డీసీసీ అద్యక్షులు అయిత ప్రకాష్‌రెడ్డి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసారు. తన నియామకంకు సహకరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ చైర్మన్‌గా నియామకం చేసేందుకు సహకరించిన భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు విద్యుత్ ఉండని గ్రామాలు

నడికూడ, ప్రభాతవార్త: నడికూడ మండలంలోని నర్సక్కపల్లి, నడికూడ గ్రామాల్లో నేడు విద్యుత్ అంతరాయం ఉంటుందని నడికూడ ఏ.ఈ విశ్వప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. నడికూడ ఫీడర్ 11 కేవీ మరమ్మత్తు, చెట్లు నరికివేత ఇతర పనుల కారణంగా సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలన్నారు.

## బావిలో దూకి ఇద్దరు మృతి

నెల్లికుదురు, మార్చి 22, ప్రభాతవార్త



మండలంలోని శ్రీరామగిరి శివారు వెంకటాపురంలో తల్లి ఇద్దరు పిల్లలతో కలిసి నల్లాల బావిలో రాత్రి దూకి మృతి చెందటానికి ప్రయత్నించగా, తల్లికూతురు మృతిచ ెందగా, క ుమారుడు నెమ్మదిగా బావిమెట్లను పట్టుకుని బైయటకు రావడంతో ఈ విషాద సంఘటన వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.....ఆకుల లావణ్య (28) కులం యానాద, గౌడ కులస్తులను అడుక్కుని జీవించే వారని, శుక్రవారం రాత్రి నల్లాల బావిలోకి దూకి మృతి చెందటానికి ప్రయత్నించగా తల్లి లావణ్య, కూతురు నిత్యశ్రీ బావిలో మృతిచెందగా, కుమారుడు ముఖేష్ బావిలో పడ్డప్పటికిని మెల్లమెల్లగా ఈదుతూ బావి మెట్లను పట్టుకుని బావిపైకి వచ్చి గ్రామంలో తెలుపగా పోలీసులు సంఘటన స్ధలానికి చేరుకుని మృతిచెందిన వారిని బైటకు తీసినట్లు సమాచారం. కాగ ఈ కేసుకు సంబందించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నీటి దినోత్సవం

నేరేడుచర్లటౌన్ మార్చి 22 ప్రభాతవార్త

నేరేడుచర్ల లయన్ స్క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని చింతకుంట్ల ప్రాధమిక పాఠశాలలో ప్రపంచ నీటి దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధా ్యయులు కె.నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో నీటి వినియోగం, నీటి ఆవశ్యకత తదితర అంశాలపై డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి బహుమతులను అందజేసి మాట్లాడుతూ నీటి ప్రాముఖ్యత వినియోగం గురించి, వివిధ పట్టణాలలో త్రాగునీటి కొరత విషయాలపై విద్యార్ధులకు అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి, క్లబ్ ఉపాధ్యక్షులు కర్రి సూర్యనారాయణరెడ్డి, సభ్యులు మాతంగి సైదులు, ఉపాధ్యాయులు ఎస్‌కె.షఫీ, విద్యార్ధులు పాల్గొన్నారు.




## ఈనెల 25న దాచారంలో తిరుపతమ్మ కళ్యాణ మహోత్సవం

నేరేడుచర్లటౌన్ మార్చి 22 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం దాచారం గ్రామంలో ఈనెల 25న శ్రీగోపయ ్య సమేత శ్రీతిరుపతమ్మ అమ్మవార్ల కళా ్యణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఆలయ కమిటి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వేద పండితులు కొంకపాక రాధాక ృష్ణమూర్తిశర్మ, ఆలయ పూజారి హరి సురేష్‌కుమార్‌శర్మల ఆధ్వర్యంలో ఈనెల 25న ఉదయం 5గం.లకు మంగళవాయిద ్యం, సుప్రభాతసేవ, 9గం.లకు విఘ్నేశ్వరపూజ, పంచామృతాభిషేకాలు, నూతన వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ, 10 గం.లకు శాంతి కళ్యాణం, మధ్యాహ్నా ం 1గం. నీరాజన మంత్రపుష్పములు, తీర్ధప్రసాద వినియోగములు, అనంతరం అన్నప్రసాద వితరణ, సాయంత్రం అమ్మవారి ఊరేగింపు, ఈనెల 26న ఉదయం 7గం.లకు బోనాల సమర్పణ కార ్యక్రమాలు నిర్వహించడానికి ఆలయ కమిటి ఏర్పాట్లు చేశారు.



# పోషకాహార ఆవశ్యకతను గుర్తించాలి

*గూడూరు, మార్చి 22, ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరు పోషకాహార ఆవశ్యకతను గుర్తించాలని డిడబ్ల్యుఓ వరలక్ష్మి అన్నారు. పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గూడూరు మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మహిళలు గర్భం దాల్చిన నాటి నుండి మొదటి వెయ్యి రోజులు జాగ్రత్తగా వ్యవహరించాలని, ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న అన్ని రకాల సేవలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రాథమిక విద్యను అభ్యసించేందుకు పిల్లలను పాఠశాలలకు పంపించే ముందు పూర్వ ప్రాథమిక విద్య కొరకు వారిని అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు. గూడూరు జిపి పరిధిలోని అంగన్వాడీ టీచర్లందరు సమకూర్చిన పోషక పదార్థాలను ఈ సందర్భంగా ప్రదర్శించారు. పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని



పురస్కరించుకొని డిబ్ల్యుఓ చేతుల మీదుగా గర్భిణీలకు సీమంతాలు, శిశువులకు అన్న ప్రాశన, చిన్నారులకు అక్షరాభ్యాసం చేసారు. అదేవిధంగా మండలంలోని మట్టెవాడ, పొనుగోడు గ్రామపంచాయతిల పరిధిలో కూడా శుక్రవారం పోషణ్ పక్వాడ నిర్వహించారు. ఈ కార్య క్రమాల్లో సిడిపిఓ నిలోఫర్అజ్మీ, జిల్లా అధికారుల బృందం అరుణ, సంధ్య, వాహిని, సూపర్వైజర్లు కళావతి, అనిత, చైతన్య పాల్గొన్నారు.

## పౌష్టిక ఆహారంపై అవగాహన సదస్సు

*కొత్తగూడ మార్చి 22 ప్రభాతవార్త*

గర్భిణీ స్త్రీలు తీసుకోవల్సిన జాగ్రత్తలు,పౌష్టిక ఆహారంపై పై అవగాహన సదస్సును మండలంలోని వేలుబెల్లి గ్రామపంచాయితీలో శుక్రవారం అంగన్ వాడి సూపర్వైజర్ జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యమైన శిశువు కొరకు ఎక్కువపా లు,పండ్లు, ఆకుకూరలు,పప్పు,మాంసము,చేపలు వగైరా తీసుకోవాలని,మొదటి ఆరునెలలు నెలకోకసారి,ఏడు ఎనిమిది నెలల్లో నెలకు రెండు సార్లు,తొమ్మిదోనెలలో వారాని కొకసారి వైద్యపరీక్షలు అవసరము,ఎ ంతముగా మందులు వాడడ ము,ఎక్స రేలు తీయించుకోవ డము చేయక ాడదు అని సూచించారు. మొదటి మూడ ంనెలలు చివరిలో దూరప్రయాణాలు,కారు, స్కూటరు నడపడము చేయ రాదన్నారు. రక్తస్రావము,ఉమ్మనీరు పోవడము,శిశువు కదలిక తగ్గినట్లు అనిపి




ంచినప్పుడు కడుపు నొప్పి వచ్చినా డాక్టర్ని సంప్రదించాలి అని సూచించారు.బాల్యవాహాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం దివ్య,అంగన్ వాడీ టీచర్లు,ఆషా వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి గురించి మంత్రికి వినతి

*గూడూరు, మార్చి 22, ప్రభాతవార్త*

గూడూరు మండలం మీదుగా మంగళవారిపేట నుండి కంబాలపల్లి వరకు చేపట్టిన జాతీయ రహదారి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రోడ్డు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డికి విజ్ఞప్తి చేసినట్లు గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి తెలిపారు. హైదరాబాద్లోని సచివాలయంలో శుక్రవారం మంత్రిని కలిసి రోడ్డు పరిస్థితిని వివరించినట్లు తెలిపారు. మాజీ కేంద్ర మంది బలరాంనాయక్ చొరవతో ఎన్హెచ్ 365 మంజూరైందన్నారు. మంగళవారిపేట-కంబాలపల్లి మధ్యన రోడ్డు పనుల కాంట్రాక్టర్ నాణ్యత లేమితో పనులు చేయడమే కాకుండా ఇప్పటి వరకు అసంపూర్తి దశలోనే ఉంచి ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు మంత్రి దృష్టికి తీసుకువెళ్లినట్లు ఆయన తెలిపారు. ఎన్హెచ్ పనులు వెంటనే ప్రారంభించేలా చూడాలని కోరిన మేరకు సానుకూలంగా స్పందించిన మంత్రి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి పనులు ప్రారంభించాలని ఆదేశించినట్లు కత్తి స్వామి తెలిపారు. గూడూరు మండల కేంద్రంలో అవసరమైన ప్రభుత్వ కార్యాలయాల భవనాలను కూడా మంజూరు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. స్వామి వెంట మం త్రిని కలిసిన వారిలో మైనారిటీసెల్ నాయకుడు యాకుబ్పాషా, పిఎసిఎస్ వైస్చైర్మన్ వేం శ్రీనివాస్రెడ్డి ఉన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం

*కేసముద్రం, మార్చి 22, ప్రభాతవార్త*

మండలంలోని క్యాంపుతండా శివారులోని ఎస్సారెస్పీ కాలువలో శుక్రవారం ఓ గుర్తుతెలియని మృతదేహాన్ని గుర్తించినట్లు ఎస్ఐ వంశీధర్ తెలిపారు. ఆ ప్రాంత వాసుల నుండి అందిన సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఎస్సారెస్పీ కాలువ నుండి బయటకు తీసి పోస్టుమార్టం నిర్వహించినట్లు తెలిపారు.

## నేడు శ్రీలక్ష్మి తిరుపతమ్మ శ్రీగోపయ్యస్వామి కళ్యాణం

*నర్సింహులపేట, మార్చి 22, ప్రభాతవార్త*

మండల కేంద్రంలో నేడు రాత్రి శ్రీలక్ష్మి తిరుపతమ్మ శ్రీగోపయ్య స్వామి వారి కళ్యాణంను అంగరంగ వైభోవంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....శనివారం రాత్రి 4గంటలకు హోం,సాయిత్రం 6గంటలకు కళ్యాణం,ఆదివారం స్వయంభు అంకాలమ్మ భోనాల జాతర నిర్వహించడం జరుగుతుందని,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ అర్చకులు మహేష్ శర్మ తెలిపారు.స్వామి కళ్యాణ కార్యక్రమానికి ఎమ్మెల్యే దంపతులు,ప్రభుత్వ విఫ్ డాక్టర్ రామచంద్రునాయక్,పాలకూర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,పాలకూర్తి నియోజకవర్గ ఇంచార్చీ ఝాన్సీ రెడ్డితోపాటు పలువురు పాల్గొననున్నారని తెలిపారు.

## నేటినుండి శ్రీవెంకటేశ్వరస్వామి బ్రహోత్సవాలు

*నర్సింహులపేట, మార్చి 22, ప్రభాతవార్త*

మండల కేంద్రంలో చిన్న తిరుపతిగా పేరుగాంచిన శ్రీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్స వాలు నేటి నుండి ప్రారంబించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వాహాణ అధికారి వేణు గోపాల్ తెలిపారు.శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...ఈ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని నేటి రాత్రి నుండి స్వామి వారికి అభిషేక,పూజ కార్యక్రమాలు నిర్వహిస్తామని,ఈ నెల 27తో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని తెలిపారు. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండ వసతులకు కల్పిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపనిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ



సిబ్బంది మార్క శేఖర్,నందనాచార్యులు,రాంబాబు,రాములు తదితరులు పాల్గొన్నారు.




## పొనుగోడు పాఠశాలలో నీటి దినోత్సవం

*గూడూరు, మార్చి 22, ప్రభాతవార్త*



మండలంలోని పొనుగోడు జెడ్పీ హైస్కూల్లో బాలవికాస సాంఘీక సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ నీటి దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో కలిసి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు కూడా నీటి పరిరక్షణ గురించి అవగాహన కలిగించారు. భావి తరాల వారి కొరకు నీటిని ఆదా చేయాలని, ఇందుకొరకు భూగర్భ జలాల అభివృద్ధికి అవసరమైన అన్ని మార్గాలను అనుసరించాలన్నారు. నీటి పరిరక్షణను ఒక ఉద్యమంలా చేపట్టాలని సూచిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బాలవికాస ప్రతినిధి సంపత్, హెచ్ఎం రజిత, గ్రామస్తులు బొల్లికొండ సుధాకర్, ముత్యం లక్ష్మినారాయణ, కర్రె యాకయ్య, బానోతు మున్న, శామల చంద్రమౌళి, బుర్ర సుధీర్, బొల్లికొండ మధు, బాలు, కత్తి వెంకన్న, పురుషోత్తం, శ్రీను, దామెర స్టాలిన్, భిక్షపతి, చంద్రశేఖర్, నవీన్, రఘు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన తహసిల్దార్

*గూడూరు, మార్చి 22, ప్రభాతవార్త*



గూడూరు బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తహసిల్దార్ శ్వేత శుక్రవారం ప్రారంభించారు. వేసవి ధృష్ట్యా మండలంలోని సీతానాగారం గ్రామానికి చెందిన మైదం పద్మ, గణేష్ల సహకారంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసారు. బస్సుల కోసం వేచి చూసే ప్రయాణీకుల దాహార్తిని తీర్చేందుకు బస్టాండ్ సెంటర్లో చలివేంద్రం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బోడ ఎల్లయ్య, ఆర్ఐ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజేపి మండల అధ్యక్షుడిగా మురళి

*కొత్తగూడ మార్చి 22 ప్రభాతవార్త*

బిజేపి పార్టీ మండల నూతన అధ్యక్షుడిగా యాదగిరి మురళిని నియమించినట్లు బీజేపి జిల్లా అధ్యక్షుడు యలమంచలి వెంకటేశ్వర్రావు తెలిపారు. ఈ సందర్భంగా యాదగికి మురళీ మాట్లాడుతూ తన ఎన్నికకు సహాకరించిన బీజేపి నాయకులు వెంకటేశ్వర్రావు,బలరాం,గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ నవీన్నాయక్,మాజీ మండల అధ్యక్షులు వాసం మునిందర్,జాడి సారయ్య,మరియు జిల్లా నాయకులకు,మండల నాయకులకు,బూత్ అధ్యక్షులకు ధన్యవాదములు తెలిపారు.



# ఎసిబి వలలో చిక్కిన తిమింగలం

**మొదటి పేజి తరువాయి :**

చెప్పిన విధంగా 128గజాలకు మొత్తం రూ.19,200లను ఎసిబి వారు ఇచ్చిన డబ్బులను తీసుకొని అట్టి డబ్బులను సబ్ రిజిస్టర్ తస్లిమా సూచన మేరకు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి వెంకటేష్‌కు ఇవ్వాలని చెప్పగా అతను వెంకటేష్‌ను కలసి మొత్తం డబ్బులను అప్పజెప్పాడు. ఇదంతా గమనిస్తున్న ఎసిబి డిఎస్పి సాంబయ్య బృందం రెడ్‌హండెడ్‌గా పట్టుకొని అతని వద్ద సోదాలు చేయగా అతని వద్ద రూ.19200 ఉండడంతో మేడం తీసుకోమడంతోనే నేను తీసుకున్నానని చెప్పాడు. అయితే మొత్తం అతని వద్ద తనిఖీ చేయగా రూ.172000వేల రూపాయలు సరైన ఆధారాలు లేకుండా ఉండడంతో వాటిని స్వాదీనం చేసుకున్నారు. 172000వేలకు సరైన ఆధారాలు చూపిస్తే వాటిని తిరిగి ఇస్తామని డిఎస్పి చెప్పారు. ఎ1గా సబ్‌రిజిస్టర్ తస్లీమా, ఎ2గా వెంకటేష్‌లపై కేసు నమోదు చేసి వారిని






అదుపులోకి తీసుకొని నేడు ఎసిబి కోర్టులో హాజరుస్తామని తెలిపారు. సబ్ రిజిస్టర్‌గా తస్లీమా విధులు చేరిన నాటి నుండి నేటి వరకు నాకు ఎవ్వరు లేరని అన్నట్లుగా వ్యవహరిస్తూ బయటకేమో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చేసేవారు కాని బీద ప్రజలను పీల్చిపిప్పి చేసేలాగా వ్యవరిస్తున్న తస్లీమాకు సరైన గునపాఠం జరిగిందని ప్రజలు, బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తప్పు చేసిన వారు ఎంతటివారైనా ఊసలు లెక్కపెట్టక తప్పదని దీనికి ఇదే నిదర్శనం. ఈ దాడుల్లో సిఐ శ్యాంసుందర్, సునిల్ కుమార్, రాజు, ఎసిబి సిబ్బంది పాల్గొన్నారు.



# ఎన్నికల నియమావళి కనుగుణంగా విధులు నిర్వర్తించాలి

**మొదటి పేజి తరువాయి :**

ఎన్నికల సంఘం నియమావళి కనుగుణంగా అంకితభావంతో విధులు నిర్వ ర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. శుక్రవారం వరంగల్-నర్సంపేట ప్రధాన రహదారి వద్ద గల చెక్‌పోస్ట్‌ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి నిర్వహిస్తున్న రికార్డ్‌లను పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లోకసభ ఎన్నికల నిర్వహణలో భాగంగా డబ్బు,మద్యం,అక్రమ రవాణాను నియంత్రించేందుకు చెక్ పోస్ట్‌లను ఏర్పాటు చేశామన్నారు.జిల్లా వ్యాప్తంగా 9 ప్లైయింగ్ స్క్వాడ్స్ బృందాలు, 9 స్టాటిస్టికల్ సర్వేలెన్ టీంలు, 9 వీడియో వ్యువింగ్ టీంలు నియమించగా నర్సంపేట నియోజకవర్గంలో 3 బృందాల చొప్పున ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా నర్సంపేట వ్యవసాయ మార్కెట్‌లో గల డిస్ట్రిబ్యూషన్,రిసెప్షన్ సెంటర్,స్ట్రాంగ్ రూమ్‌లను



ఈవిఎం,గోడౌన్‌ల వద్ద రక్షణ,భద్రతను కలెక్టర్ పరిశీలించారు. విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు అనునిత్యం అప్రమత్తంగా ఉండా లన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, ఏసీపీ, ఎమ్మార్వో విశ్వప్రసాద్, సంబంధిత ఎన్నికల అధికారులు తది తరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్లమెంట్‌అభ్యర్థి బలరాంనాయక్‌ను గెలిపించండి

**పంచాయితిరాజ్,స్త్రీ,శిశు మహిళ సంక్షేమ ..మంత్రి సీతక్క**

ప్రభాతవార్త కన్నాయిగూడెం మార్చి 23

కన్నాయిగూడెం మండలంలలో శుక్రవారం రోజునా తెలంగాణ రాష్ట్ర పంచాయితి రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ పర్యటించారు.కంతనపల్లి నుండి తుపాకులగూడెం వరకు ప్రజలను కాంగ్రెస్ పార్టి కార్యకర్తలను,నాయకులను అప్యాయతతో కలిసినారు.అనంతరం ముప్పనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టి మండల అధ్యక్షుడు యం డి అప్సర్‌పాష అద్వర్యం కాంగ్రెస్ పార్టీ కన్నాయిగూడెం మండల ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసారు.సమావేశంలో మంత్రి సీతక్క తనను ఎమ్మెల్యే గా గెలిపించినా మండల ప్రజలకు ధన్యావాదలు తెలిపారు. ే అలాగే ఎన్నికల ముందు ఇచ్చినా మాట ప్రకారం మండలాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తానని మండల ప్రజలకు హామి ఇచ్చారు.అలాగే పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. కన్నాయిగూడెం మండల జెడ్‌పిటిసి నామ కరం చందు గాంధి మండలనికి కావల్సినా మండల పరిషత్ కార్యాలయం భవనం,ఏటూర్‌నాగరం నుండి తుపాకులగూడెం డబుల్ రోడ్డు నిర్మాణం,ఐకేపి భవనం,మండలంలో రైతుల కోరకు



సేనులలోకి రోడ్ల నిర్మాణం కొరకు అభివృద్ధి నిధులు మంజూరు చేయాలని మంత్రి సీతక్కను కోరగా స్పందించినా మంత్రి సీతక్క తప్పకుండా అడిగినా నిధులు మంజూరు అయ్యేల చర్యలు చేపడుతామని మండలప్రజలకు హామి ఇచ్చారు.అలాగే పార్లమెంట్ నియోజక వర్గ పోరిక నాయక్ మాట్లాడుతూ తనను ఎంపి గా గెలిపిస్తే మండలాన్ని మరింత అభివృద్ధి కి తోడ్పడతానని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి జాడి రాంబాబు,ఎంపిపి జనగం సమక్క ముప్పనపల్లి మాజి సర్పంచ్ మౌనిక,ఏటూర్ నాగారం బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు వెంకన్న కాంగ్రెస్ జిల్లా నాయకులు,మండల నాయకులు కార్యకర్తలు మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

# ఏనుమాముల మార్కెట్‌లో అన్నదాతల ఆందోళన

**మొదటి పేజి తరువాయి :**

ో తెచ్చిన పంటను కోల్డ్ స్టోరేజీలో నిల్వ ఉంచడానికి నిర్ణయించుకున్నారు. దీంతో కోల్డ్‌స్టోరేజీల వద్ద మిర్చి వాహనాలు బారులు తీరాయి. ఇదే సమయంలో కొందరు కమీషన్ ఏజెంట్లు, వ్యాపారులు కుమ్మకై మిర్చిని కోల్డ్ స్టోరేజీలో నిల్వ ఉంచరాదని రైతులను అడ్డుకున్నారు. దీంతో ఆగ్రహానికి గురైన మిర్చి రైతులు కోల్డ్ స్టోరేజ్ ఎదుట బైఠాయించి ఆందోళనకు దిగారు. ఖరీదుదారులు కోల్డ్ స్టోరేజీలను ఆక్రమించుకుని రైతులను మోసం చేస్తున్నారని వారు ఆరోపించారు. ఈ దోపిడీని అరికట్టాలని కలెక్టర్‌కు విన్నవించారు. దీంతో పోలీసులు జోక్యం చేసుకుని కొంత



మిర్చి పంటను కోల్డ్‌స్టోరేజీలో నిల్వ చేసేలా చర్యలు తీసుకోవడంతో గొడువ సద్దుమనిగింది.

# ప్రజలు నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకోవాలి

మరిపెడ,మార్చి 22,ప్రభాతవార్త



రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓటుహక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి కేంద్రంలో తొర్రూరు డిఎస్పి వి.సురేష్ ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో కార్గిల్ సెంటర్ నుండి రాజీవ్‌గాంధీ విగ్రహం వరకు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై పోలీసులు దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు అతిక్రమించరాదని అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఓటర్లు మద్యపానానికి, డబ్బుకు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఉండాలన్నారు. ప్రజలంతా ప్రశాంతమైన వాతావరణంలో ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మరిపెడ సిఐ హతిరాంనాయక్, ఎస్సై తహెర్‌బాబా, ఆర్డివో నర్సింహరావు, తహశీల్దారు సైదులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 'వార్త' కథనానికి స్పందన

**- అప్పారావు ఏజెన్సిపై దాడిచేసిన ఫుడ్ ఇన్‌స్పెక్టర్**

**- గడువు ముగిసిన 1110మాజా బాటిళ్ళు సీజ్**

**- ఏజెన్సీపై కేసు నమోదు చేసిన అధికారి**

మహబూబాబాద్,మార్చి 22,ప్రభాతవార్త



గత పది రోజుల క్రితం వార్త దినపత్రికలో వచ్చిన ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఏజెన్సీల కథనంతో స్పందించిన ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రోహిత్‌రెడ్డి గురువారం సంబందిత అప్పారావు ఏజెన్సిపై దాడులు నిర్వ హించారు. ఈ దాడుల్లో రూ.20కి విక్రయించే మజా బాటిళ్లలో గడువుతేదీ ముగిసన బాటిళ్లను కలుపడంతో ఇది గమనించిన ఫుడ్ ఇన్‌స్పెక్టర్ 1110మజా బాటిళ్లను సీజ్ చేశారు. గడువు తేదీ ముగిసన బాటిళ్లను విక్రయిస్తున్న అప్పారావు ఎజెన్సీపై కేసు నమోదు చేశామని ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రోహిత్‌రెడ్డి తెలిపారు. నివేదికను పై అధికారులకు పంపించి రెండు, మూడు రోజుల్లో బాధ్యులపై జరిమానా విదిస్తామన్నారు. జిల్లాలో ఈ తరహాలో అక్రమాలకు పాల్పడితే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదన్నారు. ఈ దాడుల్లో ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

# పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పి

చిన్నగూడూరు,మార్చి 22,ప్రభాతవార్త



మహబూ బాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ శుక్రవారం చిన్నగూడూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి స్టేషన్ ఎస్సై ఝాన్సీని వివరాలు అడిగి తెలుసు కున్నారు. అనంతరం త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికలకు సంబందించి శాంతిభద్రతల విషయంలో పోలీస్ సిబ్బందికి పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఎస్పి వెంట తొర్రూరు డిఎస్పి సురేష్, మరిపెడ సిఐ హతిరాం, పోలీస్ సిబ్బంది ఉన్నారు.